
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు



CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 31 జూలై, 2025 | సంపుటి : 04 / సంచిక : 179/ పేజీలు : 8 / వెల : రూ.5/-





## ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు...
# బార్క్ లే సుముఖత

- తమ సంస్థ నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ఏపీని ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా పరిగణిస్తాం
- కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్(ఇండియా) ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు బృందానికి హామీ
- అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కుల ఏర్పాటుకు, ప్లగ్ అండ్ ప్లే
- సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉంది
- వివిధ ప్రాజెక్టుల్లో అవసరమైన ఆర్థిక భాగస్వామ్యంపై చర్చించారు
- ఫైనాన్స్, ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ ఫైనాన్సింగ్ వంటి రంగాలపై తాము ఆసక్తితో ఉన్నాం

2

## సింగపూర్‌లో ముగిసిన...
# సీఎం చంద్రబాబు పర్యటన

సీఎంకు అక్కడి తెలుగు ప్రజలు

## ఘనంగా వీడ్కోలు



అర్ధరాత్రి హైదరాబాద్ మీదుగా

అమరావతికి చేరుకోనున్నారు

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆయా సంస్థలను ఆహ్వానం

రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ

## ముప్పై దేశాలపై...
# సునామి ఎఫెక్ట్..!!

పసిఫిక్ మహాసముద్రంలో సునామీ బీభత్సం సృష్టించింది. రష్యాలో భారీ భూకంపంతో సునామీ విరుచుకుపడింది. 4 మీటర్ల వరకు రాకాసి అలలు ఎగసిపడ్డాయి. 30 దేశాలపై రష్యా సునామీ ఎఫెక్ట్ పడింది. అమెరికా తీరాలను సనామీ చుట్టేసింది. అలాస్కా, హవాయి, వాషింగ్టన్, ఒరెగాన్, నార్త్ కాలిఫోర్నియా, శాన్‌ఫ్రాన్సిస్కో, సౌత్‌కాలిఫోర్నియా తీరాలను... తీరాలను సునామీ అలలు తాకాయి.

### రష్యాలో భారీ భూకంపంతో విరుచుకుపడ్డ సునామీ
### పసిఫిక్ మహాసముద్రంలో సునామీ బీభత్సం సృష్టించింది

- 4 మీటర్ల వరకు రాకాసి అలలు ఎగసిపడ్డాయి
- 30 దేశాలపై రష్యా సునామీ ఎఫెక్ట్ పడింది
- అమెరికా తీరాలను సనామీ చుట్టేసింది
- జపాన్ తీరంలో 3 మీటర్ల వరకు అలలు ఎగసిపడ్డాయి
- అత్యవసర సేవలకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసింది జపాన్
- హవాయిలోని హెూనోలులులో సునామీ సైరన్లు మోగించారు
- తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- సునామీ హెచ్చరికలతో భారత్ కాన్సులేట్ అలర్ట్ అయింది
- ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచనలు జారీ చేసింది
- ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు
- వెళ్లాలని హెచ్చరికలు జారీ




పసిఫిక్ మహాసముద్రంలో సునామీ బీభత్సం సృష్టించింది. రష్యాలో భారీ భూకంపంతో సునామీ విరుచుకుపడింది. 4 మీటర్ల వరకు రాకాసి అలలు ఎగసిపడ్డాయి. 30 దేశాలపై రష్యా సునామీ ఎఫెక్ట్ పడింది. అమెరికా తీరాలను సనామీ చుట్టేసింది. అలాస్కా, హవాయి, వాషింగ్టన్, ఒరెగాన్, నార్త్ కాలిఫోర్నియా, శాన్‌ఫ్రాన్సిస్కో, సౌత్‌కాలిఫోర్నియా తీరాలను సునామీ అలలు తాకాయి. జపాన్ తీరంలో 3 మీటర్ల వరకు అలలు ఎగసిపడ్డాయి. అత్యవసర సేవలకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసింది జపాన్. హవాయిలోని హెూనోలులులో సునామీ సైరన్లు మోగించారు. తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సునామీ హెచ్చరికలతో భారత్ కాన్సులేట్ అలర్ట్ అయింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచనలు జారీ చేసింది. హెల్ప్‌లైన్ ..2వ పేజీలో

## ఏపీలో మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్
# ఏర్పాటు చేయాలి

### అమెరికాలో భారతీయ ఐటీ శ్రామికశక్తిలో 25 శాతం కంటే ఎక్కువ మంది తెలుగువారే ఉన్నారు
### రాష్ట్ర ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ ఆ సంస్థ ప్రతినిధుల్ని కోరారు



**అమరావతి :** జనరేటివ్ ఏఐ ఆధారిత పరిష్కారాలను కనుగొని సమన్వయం చేయడానికి ఏపీలో మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ ఆ సంస్థ ప్రతినిధుల్ని కోరారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ టెక్‌పార్క్‌లో అజూర్ ఓపెన్ ఏఐ సర్వీస్, మైక్రోసాఫ్ట్ కోపైలట్‌ను ఉపయోగించి పరిష్కారాలను అన్వేషించేందుకు మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఆధ్వర్యంలో 2026లో హ్యాకథాన్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. సింగపూర్ పర్యటనలో ఉన్న లోకేశ్ నేతృత్వంలోని బృందం.. మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మార్కస్ లోహ్, సెలా హెడ్ జాస్మిన్ బేగం, సీటీవో మార్క్ సౌజాలతో ..2వ పేజీలో




## ఏపీలో ఏడు నగరాల్లో...
## స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు..
# రాష్ట్ర ప్రభుత్వం అనుమతి

పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు,

వీధి వ్యాపారులు దీని ద్వారా చేకూరనున్న లబ్ధి

ఇటీవల శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మైపాడు రోడ్డులో

ప్రయోగాత్మకంగా 'స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్' ఏర్పాటు

మంచి స్పందన రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని

ప్రభుత్వం తాజాగా అనుమతులు జారీ

మున్సిపాలిటీలు, బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు

రుణాలు ఇప్పించనున్నారు

గరిష్ఠంగా 200 వరకు దుకాణాలను ఏర్పాటు చేసి

పొదుపు మహిళలకు కేటాయించనున్నారు

**అమరావతి:** రాష్ట్రంలోని ఏడు నగరాల్లో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ల ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు, వీధి వ్యాపారులు దీని ద్వారా లబ్ధి పొందనున్నారు. ఇటీవల శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మైపాడు రోడ్డులో ప్రయోగాత్మకంగా 'స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్' ఏర్పాటు చేశారు. దీనికి మంచి స్పందన రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని ప్రభుత్వం తాజాగా అనుమతులు జారీ చేసింది. మెప్మా ద్వారా 7 పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటుకు అనుమతులిచ్చింది. అనంతపురం, కర్నూలు, తాడేపల్లి - మంగళగిరి, ..2లో..


## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో...
# రూ.11 కోట్లు సీజ్..!!

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసు కీలక మలుపు తిరిగింది. సిట్ అధికరుల సోదాల్లో ఏకంగా రూ.11 కోట్ల రూపాయలు బయటపడ్డాయి. రంగారెడ్డి జిల్లా కాచారంలో ఏపీ సిట్ సోదాలు నిర్వహించింది. సులోచన ఫామ్‌హౌస్‌లో రూ.11 కోట్లు సీజ్ చేశారు సిట్ అధికారులు. A40 వరుణ్ ఇచ్చిన సమాచారంతో...

### రంగారెడ్డి జిల్లా కాచారంలో ఏపీ సిట్ సోదాలు
### ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసు కీలక మలుపు తిరిగింది

- సిట్ అధికరుల సోదాల్లో ఏకంగా రూ.11 కోట్ల రూపాయలు బయటపడ్డాయి
- రంగారెడ్డి జిల్లా కాచారంలో ఏపీ సిట్ సోదాలు నిర్వహించింది
- సులోచన ఫామ్‌హౌస్‌లో రూ.11 కోట్లు సీజ్ చేశారు సిట్ అధికారులు
- A40 వరుణ్ ఇచ్చిన సమాచారంతో సిట్ దాడులు నిర్వహించింది
- మరీ ముఖ్యంగా భారతి సిమెంట్స్‌లో అణువణువు గాలించారు అధికారులు
- అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో పలు డాక్యుమెంట్లని స్వాధీనం చేసుకుని స్టడీ చేస్తున్నారు
- రంగారెడ్డి జిల్లా కాచారంలో రూ.11 కోట్ల నగదు పట్టుబడటం ఆసక్తిగా మారింది






ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసు కీలక మలుపు తిరిగింది. సిట్ అధికరుల సోదాల్లో ఏకంగా రూ.11 కోట్ల రూపాయలు బయటపడ్డాయి. రంగారెడ్డి జిల్లా కాచారంలో ఏపీ సిట్ సోదాలు నిర్వహించింది. సులోచన ఫామ్‌హౌస్‌లో రూ.11 కోట్లు సీజ్ చేశారు సిట్ అధికారులు. A40 వరుణ్ ఇచ్చిన సమాచారంతో సిట్ దాడులు నిర్వహించింది. 12 బాక్సుల్లో నగదు దాచినట్టు గుర్తించారు. ఏ1 రాజ్ కేసిరెడ్డి ఆదేశాలతో నగదు దాచినట్టు వరుణ్, చాణక్య అంగీకరించినట్లు తెలుస్తోంది. 2024 జూన్‌లో నగదు ఫామ్‌హౌస్‌కు తరలించారు. ప్రొఫెసర్ తగల బాల్‌రెడ్డి పేరు మీద ఫామ్‌హౌస్ ఉన్నట్టు అధికారులు గుర్తించారు. లిక్కర్ స్కామ్ కేసులో దూకుడుగా ముందుకెళ్తున్నారు సిట్ అధికారులు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో కీలక సోదాలు నిర్వహిస్తున్నారు. కేసులో ఇప్పటికే అరెస్టైన బాలాజీ గోవిందప్ప డైరెక్టర్‌గా ఉన్న భారతి సిమెంట్స్‌లో తనిఖీలు చేశారు. అటు A1 కేసిరెడ్డికి చెందిన రీసోర్స్ వన్ కంపెనీలో కూడా సిట్ అధికారులు సోదాలు చేశారు. ఇప్పటికే అరెస్టు అయిన చాణక్యకు చెందిన టీ గ్రిల్ రెస్టారెంట్‌ను కూడా అనువణువు పరిశీలించారు. నిందితులకు చెందిన సంస్థల్లో సోదాలు నిర్వహిస్తూనే.. ఎవరెవరూ ఎక్కడెక్కడ సమావేశం అయ్యారు..? ఎన్నిసార్లు భేటీ అయ్యారనే అంశాలపై ఆరా తీస్తున్నారు. మరీ ముఖ్యంగా భారతి సిమెంట్స్‌లో అణువణువు గాలించారు అధికారులు. అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో పలు డాక్యుమెంట్లని స్వాధీనం చేసుకుని స్టడీ చేస్తున్నారు. ఏపీ లిక్కర్ స్కాం భారతి సిమెంట్స్ కేంద్రంగా నడిచిందని అనుమానాలు రావడంతో అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా కాచారంలో రూ.11 కోట్ల నగదు పట్టుబడటం ఆసక్తిగా మారింది. లిక్కర్ స్కామ్ కేసులో A47గా ఉన్న నెల్లూరుకు చెందిన ఆటోమొబైల్ ఇంజినీర్ షాజిల్ సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. ..2వ పేజీలో

# ముప్పై దేశాలపై సునామి ఎఫెక్ట్..!!

**(మొదటిపేజి తరువాయి)** నెంబర్ 1-415-483-6629 ఏర్పాటు చేసింది. రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంలో బుధవారం 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. దీని ప్రభావంతో రష్యా, జపాన్ తీర ప్రాంతాలను సునామీ ముంచెత్తింది. పలుచోట్ల రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. అయితే, వీటితో పాటు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు, దీవులకు సునామీ ముప్పు పొంచి ఉంది. ఆ జాబితాను అమెరికా సునామీ వార్నింగ్ సిస్టమ్ విడుదల చేసింది. ఈక్వెడార్, రష్యా, వాయువ్య హవాయి ప్రాంతాల్లో 3 మీటర్ల కంటే ఎత్తయిన అలలు ఎగసిపడే అవకాశం ఉంది. 1 నుంచి 3 మీటర్ల ఎత్తులో అలలు ఎగసిపడే ముప్పు ఉన్న




ప్రాంతాల్లో చిలీ, కోస్టారికా, ఫ్రెంచ్ పాలినేషియా, గువామ్, హవాయి, జపాన్, జార్విస్ ఐలాండ్, జాన్‌స్టన్ అటోల్, కిరిబాటి, మిడ్‌వే ఐలాండ్, పాల్మిరా ఐలాండ్, పెరూ, సమోవా, సోలోమన్ దీవులు ఉన్నాయి. అంటార్కిటికా, ఆస్ట్రేలియా, చుక్, కొలంబియా, కుక్ దీవులు, ఎల్ సాల్వడార్, ఫిజీ, గ్వాటెమాలా, ఇండోనేషియా, మెక్సికో, న్యూజిలాండ్, నికరాగ్వా, పనామా, పపువా న్యూగినీ, ఫిలిప్పీన్స్, తైవాన్ తదితర దేశాల్లో 0.3 నుంచి 1 మీటరు ఎత్తు వరకు అలలు వచ్చే అవకాశం ఉంది. ఇక 0.3 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో అలలు వచ్చే ముప్పు ఉన్న జాబితాలో బ్రూనై, చైనా, ఉత్తర కొరియా, దక్షిణ కొరియా, మలేసియా, వియత్నాం దేశాలు ఉన్నాయి. ఇప్పటికే అమెరికాలోని పశ్చిమ తీర రాష్ట్రాలతో పాటు న్యూజిలాండ్‌లో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరికలు జారీ చేశారు.

### ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో...

## రూ.11 కోట్లు సీజ్..!!

**(మొదటిపేజి తరువాయి)** ఈవీ రంగంలో పెట్టుబడుల కోసం కేసిరెడ్డే తనను సంప్రదించాడని సిట్ ముందు చెప్పారు. లిక్కర్ స్కామ్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదంటున్నారు షాజిల్. ఇక ఇప్పటిదాకా ఒక లెక్క, ఇప్పటినుంచి మరో లెక్క అని సంకేతాలు ఇచ్చారు జగన్. టీడీపీ రెడ్‌బుక్‌తో దూకుడు మీద ఉంటే, వైసీపీ మాత్రం వాళ్ల కేడర్ కోసం ఒక యాప్ తీసుకొస్తామంటోంది. లిక్కర్ కేసులో వైసీపీ నేతలు జైలుకు పోతారని టీడీపీ నేతలు హింట్ ఇస్తుంటే, అక్రమ కేసులను దీటుగా ఎదుర్కొంటామని విపక్ష పార్టీ కౌంటర్ ఇస్తోంది..

### ఏపీలో మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్

## ఏర్పాటు చేయాలి

**(మొదటిపేజి తరువాయి)** లోకేశ్ భేటీ అయ్యారు. భారత్‌లో అతిపెద్ద నైపుణ్యం కలిగిన ఐటీ నిపుణుల సమూహాల్లో ఏపీ ఒకటని చెప్పారు. అమెరికాలో భారతీయ ఐటీ శ్రామికశక్తిలో 25 శాతం కంటే ఎక్కువ మంది తెలుగువారే ఉన్నారన్నారు. మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ భాగస్వామ్యంతో జనరేటివ్ ఏఐ, హైబ్రిడ్ క్లౌడ్, మైక్రోసాఫ్ట్ ఉత్పత్తులలో నైపుణ్యం కలిగిన ఐటీ వర్క్‌ఫోర్స్‌ను అభివృద్ధి చేయడానికి ఏపీలోని టాలెంట్ పూల్‌ను ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం లోకేశ్ బృందం ఇన్ఫినియన్ సెమీ కండక్టర్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను సందర్శించింది. ఆ సంస్థ ప్రెసిడెంట్ ఉ ఎండీ సీఎస్ చువాతో సమావేశమైంది. ఏపీలో ఈఎంసీలు, పారిశ్రామిక పార్కుల్లో సెమీకండక్టర్ల తయారీకి అనుబంధంగా ప్యాకేజింగ్, టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ కోరారు. ఈవీ తయారీ యూనిట్లకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తోందని వివరించారు.

## సింగపూర్‌లో ముగిసిన సీఎం చంద్రబాబు పర్యటన

**సీఎంకు అక్కడి తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు**

**అర్ధరాత్రి హైదరాబాద్ మీదుగా అమరావతికి చేరుకోనున్నారు**

**రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆయా సంస్థలను ఆహ్వానం**

**రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ**

ఏపీ సీఎం చంద్రబాబు బృందం సింగపూర్ పర్యటన ముగిసింది. సీఎంకు అక్కడి తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. చంద్రబాబు ఈ అర్ధరాత్రి హైదరాబాద్ మీదుగా అమరావతికి చేరుకోనున్నారు. నాలుగురోజుల పర్యటనలో వివిధ ప్రముఖ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆయా సంస్థలను ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్, వివిధ శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు సింగపూర్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే.



### ఏపీలో ఏడు నగరాల్లో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు..

## రాష్ట్ర ప్రభుత్వం అనుమతి

**(మొదటిపేజి తరువాయి)** ఒంగోలు, శ్రీకాకుళం, విజయవాడ, వైయస్సార్ కడప మున్సిపల్ కార్పొరేషన్లలో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు ఏర్పాటు కానున్నాయి. మున్సిపాలిటీలు, బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు రుణాలు ఇప్పించనున్నారు. గరిష్ఠంగా 200 వరకు దుకాణాలను ఏర్పాటు చేసి పొదుపు మహిళలకు కేటాయించనున్నారు.

### రూ.400కోట్లతో ఇండస్ట్రియల్ అండ్

## లాజిస్టిక్స్ పార్క్..

**క్యాపిటాల్యాండ్ CEOతో మంత్రి లోకేష్ చర్చలు!**

**సింగపూర్ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేష్ పలు కంపెనీల సీఈవోలతో భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం క్యాపిటాల్యాండ్ CEO సంజీవ్ దాస్ గుప్తాతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలోని కీలకమైన పారిశ్రామిక కారిడార్‌లలో పారిశ్రామిక గిడ్డంగులు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటు చేయాలని సంజీవ్ దాస్ గుప్తాను మంత్రి లోకేష్ కోరారు. దీనిపై స్పందించిన సంజయ్ గుప్తా రాష్ట్రంలో రూ.400కోట్లతో ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటుకు చేయాని భావిస్తున్నట్టు తెలిపారు.**

సింగపూర్ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేష్ పలు కంపెనీల సీఈవోలతో భేటీ



అవుతున్నారు. ఇందులో బుధవారం క్యాపిటాల్యాండ్ CEO సంజీవ్ దాస్ గుప్తాతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. CLI స్థిరమైన పెట్టుబడులకు ప్రాధాన్యతనిస్తున్నందున విశాఖలోని డేటా సెంటర్‌లను వారి క్యాప్టివ్ పవర్ ప్లాంట్ల ద్వారా పునరుత్పాదక శక్తితో పూర్తిగా శక్తివంతం చేయవచ్చని చెప్పారు. సాంప్రదాయ సాఫ్ట్‌వేర్ కంపెనీలు వైజాగ్ వంటి టైర్ 2 నగరాలకు తరలివస్తున్న నేపథ్యంలో వైజాగ్, విజయవాడలో IT సాఫ్ట్‌వేర్ పార్కులు, మిశ్రమ అభివృద్ధి నమూనాల ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. రాష్ట్రంలోని కీలకమైన పారిశ్రామిక కారిడార్‌లలో పారిశ్రామిక గిడ్డంగులు పారిశ్రామిక పార్కుల ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి విజ్ఞప్తిపై క్యాపిటా ల్యాండ్ సిఈఓ సంజీవ్ దాస్ గుప్తా స్పందిస్తూ.. ధీషన్ గ్లోబల్ స్పేసెస్‌తో కలిసి పనిచేస్తున్న క్యాపిటాలాండ్.. శ్రీ సిటీ సమీపంలో 400 కోట్ల రూపాయల పెట్టుబడితో ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ పార్క్‌ను స్థాపించాలని భావిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా దాదాపు 5వేలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అన్నార GOMS.నం. 39, తేదీ. 25-03-2025లో పేర్కొన్న ప్రతిపాదిత భూసేకరణ నుండి మొత్తం 110 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న తమ భూమిని మినహాయించాలని కోరారు. APIIC ద్వారా శ్రీసిటీకి కేటాయింపు కోసం కొల్లాడం గ్రామంలో భూసేకరణకు ఇచ్చిన ప్రకటనలో సర్వే నంబర్లు 3 నుండి 153 వరకు తమ సంస్థ భూములు ఉన్నాయని తెలిపారు. APIIC అధికారులతో మాట్లాడి క్యాపిటాల్యాండ్ సమస్యను పరిష్కరిస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

# ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత

**తమ సంస్థ నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ఏపీని ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా పరిగణిస్తాం**

**కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్(ఇండియా) ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు బృందానికి హామీ**

**అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కుల ఏర్పాటుకు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉంది**

**వివిధ ప్రాజెక్టుల్లో అవసరమైన ఆర్థిక భాగస్వామ్యంపై చర్చించారు**

**ఫైనాన్స్, ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ ఫైనాన్సింగ్ వంటి రంగాలపై తాము ఆసక్తితో ఉన్నాం**

తమ సంస్థ నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ఏపీని ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా పరిగణిస్తామని కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్(ఇండియా) ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు బృందానికి హామీ ఇచ్చారు. సింగపూర్ పర్యటనలో భాగంగా నాలుగో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమ్‌సెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో వేర్వేరుగా భేటీ అయ్యారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్‌షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్




ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరిశంకర్ నాగభూషణంలతో చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కుల ఏర్పాటుకు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని వారికి వివరించారు. వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్స్‌లు, వైల్డ్ లైఫ్ ఎక్స్‌పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్ లేతో సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి బృందం సమాలోచనలు జరిపింది. వివిధ ప్రాజెక్టుల్లో అవసరమైన ఆర్థిక భాగస్వామ్యంపై చర్చించారు. ఫైనాన్స్, ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ ఫైనాన్సింగ్ వంటి రంగాలపై తాము ఆసక్తితో ఉన్నామని ఎస్ఎంబీసీ ప్రతినిధులు ప్రకటించారు.

### నెల్లూరులో వైయస్ జగన్ పర్యటనను

# అడ్డుకునే కుట్ర

**జిల్లాలో 2 వేల మందికి నోటీసులిచ్చిన పోలీసులు**

**కూటమి సర్కార్‌పై వైయస్ఆర్‌సీపీ నేతలు ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఫైర్**

**నెల్లూరు జులై 30 సూర్య న్యూస్ :** నెల్లూరులో మాజీ సీఎం వైయస్ జగన్ పర్యటనను అడ్డుకునేందుకు చంద్రబాబు డైరెక్షన్‌లో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని






వైయస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ కుట్రలో భాగంగా పోలీసులు ఇప్పటికే జిల్లాలో రెండు వేల మందికి నోటీసులు జారీ చేశారని మండిపడ్డారు. మహిళా నేతల ఇంటికి అర్ధరాత్రి సమయాల్లో వెళ్ళి నోటీసుల పేరుతో వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైయస్ జగన్ పర్యటనకు ఎవరూ వెళ్ళకూడదంటూ ప్రభుత్వమే అడ్డుకోవడం చూస్తుంటే అరచేతిని అడ్డం పెట్టి సూర్యుడిని అడ్డుకోవాలనుకునే అవివేకమే కనిపిస్తోందని అన్నారు.ప్రభుత్వ ఒత్తిడి తట్టుకోలేక ఎస్పీ సెలవుపై వెళ్లిపోయారు అని తెలిపారు. అక్రమ కేసుల్లో జైలుపాలైన మా పార్టీ నాయకులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించడానికి రావాలని నిర్ణయించుకుంటే పోలీసుల ఆంక్షల వల్ల రెండుసార్లు వాయిదా పడింది. హెలిప్యాడ్ కి స్థలం కేటాయింపు దగ్గర నుంచి నాయకులను అడ్డుకోవడం వరకు అడుగడుగునా వైయస్ జగన్‌ని రాకుండా చేయాలని కుట్రలు చేస్తున్నట్టుగా స్పష్టంగా కనిపిస్తోంది. వైయస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఇప్పటికే నెల్లూరులో 2 వేల మందికి పైగా నోటీసులిచ్చారు. పట్టాభిరామిరెడ్డి అనే 75 ఏళ్ల వృద్ధుడికి కూడా నోటీసులిచ్చారు. అర్ధరాత్రి 1.26 గంటలకు టూటౌన్ ఎస్సై ఒక మహిళ కార్పొరేటర్‌ను నిద్రలేపి నోటీసులిచ్చి వెళ్లారు. వారితో కనీసం ఒక మహిళా కానిస్టేబుల్‌ను కూడా తీసుకురాలేదు మండిపడ్డారు. జగన్ కార్యక్రమానికి వెళితే మీ వాహనాలను సీజ్ చేస్తామని కిరాయి వాహనాల యజమానులకు నోటీసులిచ్చారు. ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలను చూడలేక, వాటిలో భాగంకాలేక, అధికార పార్టీ పెట్టే ఒత్తిడిని తట్టుకోలే జిల్లా ఎస్పీ సెలవుపై వెళ్లారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రేపటి వైయస్ జగన్ పర్యటను ఆపలేరు. వైయస్ జగన్ కోసం వచ్చే జన ప్రభంజనాన్ని అడ్డుకోలేరు. వైయస్ పర్యటనలకు జనాన్ని రాకుండా అడ్డుకోవడమంటే అరచేతితో సూర్యకిరణాలను ఆపాలనుకోవడమే అవుతుంది. ప్రశాంతమైన నెల్లూరులో ప్రతీకార రాజకీయాలకు తెరదీశారు.. దశాబ్దాలుగా ప్రశాంతంగా ఉన్న నెల్లూరు జిల్లాలో ప్రతీకార రాజకీయాలకు తెరదీస్తున్నారు. సీనియర్ నాయకులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటి మీద టీడీపీ గూండాలు దాడి చేసి ఫర్నీచర్ పగలగొట్టి కారు మీద పెట్రోల్ పోసి తగలబెడితే, ఇంటిని ధ్వంసం చేస్తే నిందితుల మీద పోలీసులు కనీసం కేసులు కూడా నమోదు చేయలేదు. మరీ విచిత్రంగా దాడి జరిగిన సమయంలో పోలీసులే అక్కడే ఉండి కూడా గూండాలను అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. ఇదంతా చూస్తుంటే మనం ప్రజాస్వామయంలో ఉన్నామా అనే అనుమానం కలుగుతోంది. ప్రజా సమస్యల మీద వైయస్ జగన్ బయటకొచ్చి మాట్లాడుతుంటే ఈ ప్రభుత్వం తట్టుకోలేకపోతోంది. గుంటూరు, పొదిలి, సత్తెనపల్లి, బంగారుపాళ్యం పర్యటనలకు వెళితే అక్కడి నాయకులను అక్రమంగా నిర్బంధించారు. పర్యటన తర్వాత వందలాది మంది వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులు నమోదు చేశారు. ఆఖరుకి ప్రమాదవశాత్తు జరిగిన మరణాన్ని కూడా వైయస్ జగన్ మీదకి నెట్టి క్షుద్ర రాజకీయం చేశారు. ప్రజా సమస్యలను వినిపిస్తున్న సాక్షి ఛానెల్ మీద అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఎంతసేపటికీ వైయస్ జగన్‌ని అడ్డుకోవాలని, వైయస్సార్‌సీపీని లేకుండా చేయాలనే ఆరాటం తప్ప, ఓటేసిన ప్రజలకు న్యాయం చేద్దామని, ప్రజలకు సేవ చేసి మంచి పేరు తెచ్చుకుందామన్న ఆలోచన చంద్రబాబుకి, లోకేష్‌కి ఉన్నట్టు కనిపించడం లేదని ఎస్వీ సతీష్‌కుమార్ రెడ్డి మండిపడ్డారు. మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన జగన్ పర్యటన అడ్డుకోలేరని జగన్ పర్యటన విజయవంతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## బంగారు వరలక్ష్మి కానుక -3కి విశేష స్పందన

**లక్కీడ్రాలో గెలిచిన 80 మందికి బంగారు రూపాల పంపిణీ**

**తూర్పుగోదావరి/ గోకవరం జూలై 30సూర్య న్యూస్:** దేవిపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో బుధవారం నిర్వహించిన బంగారు వరలక్ష్మి కానుక %-% 3 కార్యక్రమానికి మహిళల నుంచి విశేష స్పందన లభించింది. స్థానిక హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వందల సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. కార్యక్రమాన్ని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన లక్కీ డ్రాలో గెలుపొందిన 80 మంది మహిళలకు బంగారు వరలక్ష్మి రూపాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ "హిందూ ధర్మ పరిరక్షణ లక్ష్యంగా, హైందవ చైతన్యం పెంపొందించాలన్న సంకల్పంతో 2023లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. మహిళలు శ్రావణ మాసాన్ని సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్దేశ్యంతో బంగారు వరలక్ష్మి రూపాలను అందిస్తున్నాం" అని తెలిపారు. "పేర్లు నమోదు చేసుకున్న ప్రతి మహిళకు రూపం వచ్చే వరకు ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం కొనసాగిస్తాం" అని హామీ ఇచ్చారు. లక్కీ డ్రాలో గెలుపొందని మహిళలకు పసుపు, కుంకుమ, జాకెట్ ముక్కలు అందజేశారు. కార్యక్రమంలో బత్తుల నానాజీ, రావిపాటి గోవింద్ రావు, కంబాల యువసేన అధ్యక్షుడు ఉంగరాల మణిరత్నం, దేశాల నరేష్, నాగ రమేష్, వీరాంజలి, మళ్ల అధిశేషు, కాకర దుర్గారావు, పోతుల బుల్లబ్బాయి, నందూరి దుర్గారావు, కోటేశ్వరరావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.







## ఉర్దూ ,కన్నడ మీడియంలో సపరేట్గా జిల్లా పరిషత్

# ఉన్నత పాఠశాలను కేటాయించాలి

### ఎంఈఓకు వినతిపత్రం అందజేత

**హొలగుంద జూలై 30 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉర్దూ మీడియం విద్యార్థులకు ప్రత్యేకంగా కేటాయించాలని



విద్యార్థులు వారి తల్లిదండ్రులు బుధవారం స్థానిక ఎంఈఓ 2 కబీర్ సబ్బుకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ మండలంలో ముస్లిం జనాభా అధికంగా ఉందని, ముస్లిం జనాభా ప్రాతిపత్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి వేరుగా ఉన్నత పాఠశాల బైపరి కేషన్ చేసి కేటాయించాలని అన్నారు. అలాగే కన్నడ మాధ్యమ విద్యార్థులకు కూడా వేరుగా పాఠశాలను కేటాయించాలన్నారు. ముఖ్యంగా ఒకే పాఠశాలలో 2000 పైగా విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని, వారికి సౌకర్యాల కొరత ఉండటం వల్ల వేరువేరుగా పాఠశాలలను కేటాయిస్తే విద్యార్థులకు విద్యాభ్యాసాన్ని చక్కటి సౌకర్యంతో అందించిన వారవుతారని అన్నారు. అలాగే బాలురకు బాలికలకు వేరువేరుగా పాఠశాలలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటిదాకా విద్యా హక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులను కేటాయించే విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తనయుడు ఈసా, వార్డు సభ్యులు అబ్దుల్ హమీద్, అబ్దుల్ రెహమాన్, ఉర్దూ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ ఇర్ఫాన్, విద్యార్థుల తల్లిదండ్రులు బర్కత్ ఇర్ఫాన్, ఎస్ఎస్వి షబ్బీర్, కొలిమి సలాం ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లార్తి భక్తులకు దాహార్తి కోసం...

# తాగునీటి వసతి కల్పించాం

### - దర్గా నిర్వాహకుడు షాపీర్ ఖాన్

**హొళగుంద జూలై 30 సూర్య న్యూస్:** మండలంలోని ఎల్లార్తి షేక్షావలి ,షాషావలి దర్గాలకు వచ్చే భక్తులకు తాగునీటి వసతి కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లను చేసినట్లు



దర్గా నిర్వాహకులు షాపీర్ ఖాన్ అన్నారు. ఈ సందర్భంగా దర్గా ప్రాంగణంలో ప్రత్యేకంగా 2 సింటెక్సను ఏర్పాటు చేసామన్నారు. అలాగే గురువారం ,శుక్రవారం, ఆదివారం, అమావాస్య ,పౌర్ణమి లనాడు వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లను చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె.సర్దార్,కేశ్వి మల్లి,కె.బంధప్ప, భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు...

# పీ-4 వేధింపులు సరికాదు

**పార్వతీపురం జూలై 30 సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు, ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, నియోజకవర్గం



చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, జిల్లా నాయకులు పాలక రంజిత్ కుమార్ తదితరులు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు దత్తతనిచ్చి వేధించి బంగారు కుటుంబాలను బాగు చేస్తామని ప్రభుత్వం అనుకోవటం సరికాదన్నారు. పేదలను ధనవంతులుగా చేసేందుకు అనేక మార్గాలు ఉన్నాయన్నారు.ప్రభుత్వం నుండి లబ్ధి పొందిన, పొందుతున్న సంపన్నులకు దత్తత ఇవ్వడం ద్వారా బంగారు కుటుంబాలను బాగు చేయొచ్చు అన్నారు. బంగారు కుటుంబాలు అధికంగా ఉండే ప్రాంతాలలో పరిశ్రమల స్థాపించడం ద్వారా వారికి ఉపాధి కల్పించి బాగు చేయొచ్చన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, ఉపాధి కల్పన తదితర మెరుగైన వసతులు సమకూర్చడం ద్వారా కూడా బంగారు కుటుంబాలకు మెరుగైన జీవితాన్ని ఇవ్వచ్చు అన్నారు. ప్రభుత్వం తలుచుకుంటే రాష్ట్ర జనాభాలో అతి కొద్దిపాటి బంగారు కుటుంబాలను బాగు చేయలేదా..అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉద్యోగులకు వారి పని వారు సక్రమంగా చేసుకునే వాతావరణాన్ని కల్పించాలన్నారు. అంతేగాని వారికి వేరు వేరు పనులు అప్పగించి వారి పనులు సక్రమంగా నిర్వహించకుండా చేయడం వలన అసలు పనికి లోపం ఏర్పడే పరిస్థితి వస్తుందన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన పిఆర్సి, ఐఆర్,డి.ఏ. తదితరులు చెల్లించి ఉద్యోగులు సంతోషంగా పనిచేసేలా చక్కని వాతావరణం కల్పించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సక్రమంగా పనిచేస్తేనే ప్రజలకు ప్రభుత్వ సేవలు సక్రమంగా అందుతాయన్నారు. తప్పనిసరిగా కూటమి పాలకులు ఆలోచించి ఉద్యోగుల పట్ల పి4 వేధింపులు ఆపాలని కోరారు.

## పొగ తాగడానికి ప్రత్యేకంగా స్మోకింగ్ జోన్లు

# ఏర్పాటు చేయాలి

**ఆదోని జూన్ 30 సూర్య న్యూస్ :** పట్టణంలో బహిరంగంగా పొగ త్రాగడాన్ని అరికడుతున్న ప్రభుత్వ అధికారులకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు. ఇలా



అరికట్టడం వల్ల పొగ త్రాగని వారికి కలిగే ఇబ్బందులు తప్పుతున్నాయి ఇది హర్షించదగ్గ విషయం. కానీ పొగత్రాగడమనేది ఒక్కసా రిగా మానడం కష్టం. కాబట్టి ప్రభుత్వము పొగ త్రాగడానికి కొన్ని స్మోకింగ్ జోన్ లు ఆదోనిలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఎందుకంటే బయట పొగ త్రాగని వారు ఇంట్లోనే పొగ తాగవలసి చూస్తుంది .దానివల్ల ఇంట్లో ఉండే మహిళలు, పిల్లలకు రకరకాల రోగాలు వచ్చేటువంటి అవకాశం ఉంది. కాబట్టి ఖచ్చితంగా ఆదోనిలో అదేవిధంగా వీలైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వము ఒకవేళ నా విజ్ఞప్తిని మన్నించినట్లయితే ఖచ్చితంగా స్మోకింగ్ జోన్లను ఏర్పాటు చేయాలని అక్కడ మాత్రమే పొగ తాగే అవకాశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ...

# సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

### మద్యం ఇసుక కుంభకోణాలు జగన్మోహన్ రెడ్డి అవినీతి పాలనకు తార్కాణాలు

### మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు ...కూనపరాజుపర్వ పి.ఏ.సి.ఎస్ త్రిసభ్య కమిటీ బాధ్యతల స్వీకరణ

**ఎన్టీఆర్ బ్యూరో జులై 30 సూర్య న్యూస్ :** గత ప్రభుత్వ పాలనలో చిన్నాభిన్నం అయిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. రెడ్డిగూడెం మండలంలోని కూనపరాజుపర్వ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి.ఏ.సి.ఎస్) త్రిసభ్య కమిటీ బుధవారం బాధ్యతలు చేపట్టింది. చైర్మన్ గా రాయుడు వెంకటేశ్వరరావు సభ్యులుగా సంగం శివ , పాలంకి గోపాలరెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు నూతన త్రిసభ్య కమిటీని అభినందించారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఏపీలో శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తూ అలజడి, అరాచకం సృష్టిస్తున్నాడని పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పడకుండా కుట్రలు పన్నుతున్నాడన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేశాడన్నారు. రూ.2 లక్షల కోట్ల




అప్పు నుంచి, రూ.10 లక్షల కోట్ల అప్పులను జగన్మోహన్ రెడ్డి చేశాడని అన్నారు. జగన్ విధ్వంసకర పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా అధోగతి పాలైందన్నారు. మద్యం, ఇసుక కుంభకోణాలు జగన్మోహన్ రెడ్డి అవినీతి పాలనకు తార్కాణాలు అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి గత పాలనలో చేసిన తప్పులను సరిదిద్దుతూ కూటమి ప్రభుత్వం పాలన కొనసాగుతోందన్నారు. రైతుల అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వచ్చే నెలలోనే పెట్టుబడి సాయం కోసం రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద నిధులు విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. రైతులకు ప్రభుత్వం నుంచి అందే పథకాలను వారికి వర్తింప చేసే విధంగా కమిటీ సభ్యులు, నాయకులు కృషి చేయాలన్నారు. అన్నదాతలకు ఏ ఇబ్బంది లేకుండా అండగా వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి

# కస్తూరి విశ్వనాథ నాయుడు

**రైల్వే కోడూరు జూలై 30 సూర్య న్యూస్:** చిట్వేలి మండలంలోని కే కందులవారిపల్లి మాజీ సర్పంచ్ కే.జే కాంతమ్మ అకస్మాత్తుగా మరణించిన విషయం తెలుసుకున్న రైల్వే కోడూరు



తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు రైల్వే కోడూరు టిడిపి సీనియర్ నాయకులు మాచినేని విశ్వేశ్వర నాయుడు కాంతమ్మ మృతదేహానికి నివాళులర్పించి కాంతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల సుబ్బరాయుడు, బాలు రామాంజులు నాయుడు, మాజీ ఎంపీటీసీ కట్టా లోకేష్, రైల్వే కోడూరు నియోజకవర్గ ఆర్టీఎస్ కోఆర్డినేటర్ తుంగా నవీన్, దళిత నాయకులు దానాసి పెంచలయ్య, పోస్ట్ రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# కామన్ స్థలాల్లో అక్రమ నిర్మాణం

### శిథిలావస్థలో ఎంఐజి క్వార్టర్స్

### కామన్ స్థలాల్లో నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మురళి

**విజయవాడ జులై 30 సూర్య న్యూస్ :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా పెరిగిపోయాయి,ఇందుకు కారణం పశ్చిమ కూటమి కార్యాలయం




నుండి అనధికార నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం వల్లనని అందుకనే పశ్చిమ నియోజకవర్గం గట్టు వెనుక ప్రాంతంలో భారీగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని ప్రచారం జరుగుతుంది. ఇందుకు ఉదాహరణగా 43 వ డివిజన్ లో ప్రమాద స్థాయిలో ఉన్న ఓల్డ్ హెచ్ బి కాలనీ మోహన్ లాల్ చంద్ర బాగ సాబు మెమోరియల్ నగరపాలక సంస్థ స్కూల్ ఎదురుగా ఉన్న ఓల్డ్ ఎం ఐ జి డోర్ నెంబర్76-1-184లో ప్రభుత్వం వారు కామన్ గా వదిలిన భూమిలో అక్రమ నిర్మాణం చేపట్టారు. ఈ అక్రమ నిర్మాణానికి స్థానిక డివిజన్ తెలుగుదేశం పార్టీ మాజీ కార్పొరేటర్ స్వయంగా పర్యవేక్షించి దగ్గరుండి అక్రమ నిర్మాణాన్ని వేపిస్తున్నట్లు తెలుస్తోంది. బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మురళి కి ముడుపులు అప్పజెప్పి ఈ మాజీ కార్పొరేటర్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ఇద్దరు వాటాలు పంచుకొని, ఈ అక్రమ నిర్మాణానికి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కిందిస్థాయి ప్లానింగ్ సెక్రటరీకి ఇన్చార్జి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ కి ఈ అక్రమ నిర్మాణం జోలు వెళ్ళొద్దని, కామన్ స్థలాల్లో వారు కట్టుకుంటున్న మీరు చూసి చూడనట్లు వ్యవహరించాలని బిల్డింగ్ ఇన్స్పెక్టర్ అనధికార ఆదేశాలు జారీ చేసినట్లు గుసగుసలు బలంగా వినపడుతున్నాయి. ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే కామన్ స్థలాల్లో అక్రమంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణదారుడు విజయవాడ నగరపాలక సంస్థ లో ఓ ఉద్యోగిగా ప్రచారం జరుగుతుంది. విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్పందించి కామన్ స్థలంలో అక్రమ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మురళి పై చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# పేదరికం రూపుమాపేందుకే పీ-4 విధానం

### సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**నందవరం జులై 30 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ-4 విధానం అమలు కోసం అందరం కలిసి ముందుకునడుద్దామని సబ్ కలెక్టర్ మౌర్య






భరద్వాజ్ తెలిపారు. బుధవారం నందవరంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం లో ప్రజా ప్రతినిధులు, అధికారులతో నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ సమాజంలో దిగువస్థాయిలో ఉన్న 20 శాతం ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసి, పేదరికం లేని వ్యవస్థను స్థాపిద్దామని పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా పీ-4 విధానం అమలు చేస్తున్నారన్నారు. సర్వే కారణంగా ప్రభుత్వ పథకాల అమలుపై ఎటువంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది ప్రజలను ఆర్థికంగా పైకి తీసుకురావడానికి ఉన్నతస్థాయిలో ఉన్న వ్యక్తులుముందుకురావాలన్నారు. ముందుగా సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు, టిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్, శాలువా వేసి సన్మానించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎం ఈఓ రఘునాథ్ , మండల స్థాయి అధికారులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా

# నల్లబోతు శివ

**జగ్గయ్యపేట జూలై 30 సూర్య న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జగ్గయ్యపేట పట్టణ ప్రధాన కార్యదర్శిగా నల్లబోతు శివ నాగ మల్లేశ్వరరావును నియమిస్తూ జగ్గయ్యపేట పట్టణ



అధ్యక్షులు యాంపొంగు రాజా బుధవారం శివకు నియామక పత్రం అందజేశారు. బీజేపీ పట్టణ శాఖ బలోపేతానికి తనకు పట్టణ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన పెద్దలు సీనియర్ నాయకులు కీసర రాంబాబు,మన్నె శ్రీనివాస్ లకు శివ ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నేపాగా ప్రపుల్ల శ్రీకాంత్,పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు శివకు అభినందనలు తెలియజేశారు.

# పారదర్శకమైన సేవలతో రవాణాశాఖ ప్రతిష్టతను పెంచుదాం

### ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం:ఆర్జెటిసి డా.వడ్డే సుందర్

**విజయవాడ జులై 30 సూర్య న్యూస్ :** వాహన యాజమానులు చోదకులకు పారదర్శకమైన సేవలందించి రవాణాశాఖ ప్రతిష్టను మరింత ఇనుమడిరపచేందుకు అధికారులు సిబ్బంది కృషి చేయాలని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు పదోన్నతల పై త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటానని రవాణాశాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ డా. వడ్డే సుందర్ తెలిపారు. రవాణాశాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమీషనర్గా పదవీ భాధ్యతలు చేపట్టిన డా. వడ్డే సుందర్ బుధవారం తొలి సారి విజయవాడ జిల్లా రవాణాశాఖ కార్యాలయాన్ని సందర్శించి, ప్రజలకు అందిస్తున్న సేవలను సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్జెటిసి డా.వడ్డే సుందర్ మాట్లాడుతూ రవాణాశాఖ ద్వారా వాహన యాజమానులు, డ్రైవర్లకు ప్రభుత్వ పరంగా అందించే సేవలలో అంత్యంత పారదర్శకత పాటించడం ద్వారా శాఖ ప్రతిష్టను పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రవాణాశాఖ వాహన సారధి పోర్టల్ ద్వారా సేవలందించడంలో ఎదురైయ్యే సాంకేతిక సమస్యలను





అందిగమించేందుకు ఎప్పటికప్పుడు అంధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. వాహన సారధి పోర్టల్ నిర్వహణ మరింత సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. రవాణాశాఖలో జూనియర్ అసిసెంట్ నుండి సీనియర్ అసిసెంట్లుగా, కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ పదోన్నతలపై త్వరలో నిర్ణయం తీసుకుని పదోన్నతలు కల్పిస్తామన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలను నిర్ధేశించిన సమయానికి పరిష్కరించి నివేధికలు సమర్పించాలని, డాష్ బోర్డు నందు పెండిరగ్ లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన ఉన్నతాధికారులకు సూచించారు. కార్యాలయ సందర్శనకు విచ్చేసిన ఆర్జెటిసి డా. వడ్డే సందర్‌కు ఆర్‌టివోలు ఆర్. ప్రవీణ్, కె. వెంకటేశ్వరరావు, రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు ఎం. రాజుబాబు, కార్యదర్శి కె.వి.వి నాగ మురళి, కార్యాలయ పరిపాలన అధికారులు సత్యనారాయణ, అబ్దుల్ సత్తార్, చంద్రకళ, సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు.

# కుదునూరు గ్రామాన్ని సందర్శించిన బీఆర్ఎస్

## స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యమే

**చర్ల జూలై 30 సూర్య న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానెం రామకృష్ణ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కుదునూరు గ్రామాన్ని బుధవారం సందర్శించారు. ప్రజలు అనేక సమస్యలు విన్న వించుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక అబద్ధాలు చెప్పి అమలు చేయాలని హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేకపోతున్నారు. రైతు రుణ మాఫీ రూ.2లక్షలు చాలా మందికి కాలేదని, మాఫీ అవుతుందని రూ.2లక్షలకు పైన ఉన్న అమౌంట్ ను అప్పులు చేసి మరి కట్టారు. తీరా కట్టిన తర్వాత రుణ మాఫీ కాలేదని, రైతులు ఎంతో మంది నష్టపోయారని, రైతు బంధు పూర్తిగా నిలిచిపోయిందని, రైతు కుటుంబంలో పెద్ద చనిపోతే ఆ కుటుంబం వీధిన పడకుండా కేసీఆర్ రైతు భీమా ఏర్పాటు చేశారని, అది మర్చిపోయారని, మహిళలకు కళ్యాణ్ లక్ష్మి ద్వారా తులం బంగారం ఇస్తామని చెప్పి



విస్మరించారని, గ్యాస్ రూ.500లు ఇస్తానని చెప్పి జాప్యం చేస్తున్నారని, ప్రతి కుటుంబంలో మహిళలకు రూ.2,500లు ఇస్తానని, అలాగే స్కూటీలు ఇస్తానని చెప్పి ప్రగల్బాలు పలికారన్నారు. ఈ విధంగా మహిళలను మోసం చేస్తుందని మండిపడ్డారు. ఆసరా పెన్షన్ వారికి రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు అని ఎన్నికల్లో చెప్పి మోసం చేసిందని ఎద్దేవా చేశారు. ఈ విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని, స్థానిక ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని, మన పార్టీ ఎంపీటీసీ, జడ్పీటీసీలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మీకు ఏ సమస్య ఉన్న బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, మీరంతా నిర్భయంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యల్ని తమకు తెలియ జేయాలని పరిష్కారమయ్యే వరకు పోరాడతమని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు, కో-కన్వీనర్ ఐనవోలు, పవన్ మాజీ ఎంపీటీసీ నాగేశ్వరరావు, యూత్ వైస్ ప్రెసిడెంట్ యన్నమూరి సృజన కుమార్, కుదునూరు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే...
# రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- తెదేపా నాయకుడు గజ్జహళ్లి ముల్లా నబి రసూల్

గజ్జహళ్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**హొళగుంద జూలై 30 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా



అభివృద్ధి పథంలో నడుస్తుందని గజ్జహళ్లి టిడిపి యువ నాయకుడు ముల్లా నది రసూల్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామంలోని బూతు నంబరు 3 నందు తెదేపా తాలూకా సీనియర్ నాయకులు మాజీ ఇన్చార్జి వైకుంఠం శివప్రసాద్, జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బూత్ నంబర్ 3 లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. సూపర్ 6 పథకాల ద్వారా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బూత్ నంబర్ మూడు నందు దిగ్విజయంగా ముగిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిలాన్ భాష, చాంద్ భాషా, జనసేన హారున్ భాష, దావుద్, జమీల్, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులు...
# అవగాహన కలిగి ఉండాలి

### అగ్ని మాపక రీజనల్ అధికారి భూపాల్ రెడ్డి

**వేంపల్లె జూలై 30 సూర్య న్యూస్ :** పట్టణంలోని పాత గండి రోడ్డు నందు గల నారాయణ ఆంగ్ల మాధ్యమ పాఠశాలను అగ్ని మాపక రీజనల్ అధికారి భూపాల్ రెడ్డి



బుధవారం సందర్శించారు. నారాయణ విద్యాసంస్థల చైర్మన్ కొట్టె నారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు పాఠశాలను సందర్శించినట్లు ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులకు అగ్ని ప్రమాద సమయాల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా ఇంట్లో వంట గ్యాస్ పేలినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని విద్యార్థులకు వివరించారు. తదననంతరం నారాయణ విద్యాసంస్థల చైర్మన్ కొట్టే నారాయణరెడ్డి మాట్లాడుతూ భూపాల్ రెడ్డి పాఠశాలను సందర్శించడం మా విద్యాసంస్థకు గౌరవకరం అని అన్నారు. విద్యార్థుల భద్రతకు సంబంధించి వారి సూచనలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం భూపాల్ రెడ్డి ని చైర్మన్ కొట్టే నారాయణ రెడ్డి శాలువ, పూలదండలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, నారాయణ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బహుజనుల విద్యార్థుల హాస్టల్ బాధలు
# కూటమి ప్రభుత్వానికి కనిపించవా...

కూటమి ప్రభుత్వంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు త్రాగడానికి నీరు కూడా లేని పరిస్థితి

మెనులో లేని భోజనం పెడుతున్న దుస్థితి..కనీస సౌకర్యాలు కల్పించలేని సర్కార్

ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల మీద దయ చూపుని కూటమి సర్కార్

ప్రశ్నించే పవన్ కళ్యాణ్ విద్యార్థులు పక్షాన ప్రశ్నించకుండా ఎందుకు మౌనంగా ఉన్నారా

**గుత్తి జూలై 30 సూర్య న్యూస్:** మండలంలో వైయస్సార్ విద్యార్థి విభాగం గుత్తి అధ్యక్షుడు ఇమ్రాన్ ఆధ్వర్యంలో గిరిజన హాస్టల్ సందర్శన కార్యక్రమం నిర్వహించడం





జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యా దవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ విచ్చేసి హాస్టల్ ని సందర్శిం చారు. విద్యా ర్థులతో వారి సమస్యల గురించి మాట్లాడారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ల బహుజనుల పిల్లల బాధలను చూడకుండా కళ్ళు మూసుకున్నదని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు భోజన సౌకర్యంలో నాణ్యత లేదని మెనులో ఉన్నది ఒకటి అక్కడ విద్యార్థులు తింటున్నది ఒక్కటి, మేస్, కాస్మోటిక్ చార్జీలు ప్రస్తుతమున్న ధరలకు అనుకూలంగా పెంచకుండా మొద్దు నిద్ర నిద్రపోతుందని విద్యార్థులకు సరిపడా వర్కర్స్ ను నియమించకుండా విద్యార్థులను ఇక్కట్లకు గురి చేస్తున్నదని వారు కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు మారుమూలన ఉన్నటువంటి హాస్టల్ల విద్యార్థులు స్కూల్ కి వెళ్లడానికి వారి హాస్టల్ నుంచి బస్సు కావాలని గత సంవత్సరాల కాలంగా అడుగుతున్న బస్సును కూడా వేపించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉన్నదని విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేవని ఆరోగ్యం చెడిపోతున్న వైద్యులు ఏఎన్ఎం హాస్టల్ని సందర్శించలేదని విద్యార్థులకు ఇవ్వవలసిన ట్రంక్ పెట్టె, గ్లాసులు, చాపలు,దుప్పట్లు ఇంకా ప్రభుత్వం ఇవ్వకుండా సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నదని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు జగదీష్, రాహుల్ రెడ్డి, మణి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు ప్రభుత్వ...
# గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**జగ్గయ్యపేట జూలై30 సూర్య న్యూస్ :** కళాకారులను గుర్తించి వారికి ప్రభుత్వ గుర్తింపు కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని ప్రజానాట్యమండలి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జివి రంగారెడ్డి



అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో బుధవారం కళారంగ బాధ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రంగారెడ్డి మాట్లాడుతూ అర్హులైన కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు పెన్షన్లు, పరికరాలు, డ్రస్సులను ఇవ్వాలని అన్నారు. ఏపీఎస్ఆర్టీసీ బస్సులు రైల్వేలలో రాయితీ కల్పించాలని, ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలని, కళాకారుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో రాయితీలు కల్పించాలని, పురాతన కళలను గుర్తించి అంతరించిపోయే కాళలను కాపాడాలని,ఆ కళలను ప్రస్తుత తరానికి అందించి వాటిని కాపాడాలని కోరారు. ఆగస్టు 23వ తేదీన అన్ని కళా రంగాలకు చెందిన అన్ని విభాగాల కళాకారులతో, కళాకారుల బాధ్యులతో సమావేశం నిర్వహిస్తున్నామని, కళాకారులు ఐక్యంగా ఉద్యమించి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కళాకారులకు కళానాట్యమండలి సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి పంబి వెంకటేశ్వరరావు, ప్రజాసంఘాల నాయకులు కె శ్రీనివాసరావు, షేక్ గౌస్ మియా, కోటా కృష్ణ, కె రవికుమార్, ఎస్ లింగయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధిని...
# ప్రోత్సహించండి

### హీరా నాయక్ సంయుక్త సంచాలకులు

**నంద్యాల జూలై 30 సూర్య న్యూస్ :** జిల్లా మత్స్య శాఖ అధ్వర్యంలో మత్స్య సహకార సంఘాల పాత్ర పై జిల్లా స్థాయి వర్కషాప్ సందర్భంగా ఈరోజు పాణ్యం మండలములోని





పాణ్యం మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటి సమావేశ భవనము నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధికారి జి.హీరా నాయక్ సంయుక్త సంచాలకులు పాల్గొని వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పరిధిలో స్థిరమైన మత్స్యకార అభివృద్ధిని ప్రోత్స హించడంలో మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడంలో మత్స్యకారుల సహకార సంఘాల పాత్ర ఎంతో వున్నదని పేర్కొనారు. ఇందులో జిల్లా సహకార శాఖ సిబ్బంది వి.రాములు రషీద్ మరియు ఫక్రుద్దీన్ పాల్గొనారు, మత్స్య శాఖ సిబ్బంది ఎన్.చక్రవర్తి సూపరింటెండెంట్ సి.వెంకట రమణ సీనియర్ సహాయకులు శిరోమణి శివకుమార్ ఉదయ కుమార్ విలేజ్ ఫిషరీస్ అస్సిస్టంట్స్ విజయకుమార్ ఎం.పి.ఎఫ్.ఈ.ఏ. వారు కూడ పాల్గొనారు మరియు వై.వి. సుబ్బయ్య అధ్యక్షులు, నంద్యాల జిల్లా బెస్త సంఘము వై. రామ చంద్రుడు ప్రెసిడెంట్ పాణ్యం మత్స్య సహకార సంఘము రంగా రమేశ్ ఎంపిటిసి పాణ్యం తదితరులు పాల్గొనారు.

# మానవ అక్రమ రవాణా దినోత్సవ కార్యక్రమం

### సివిల్ జడ్జి సిహెచ్ మధుబాబు

**చింతలపూడి జూలై 30 సూర్య న్యూస్:** నగర పంచాయతీలో మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధుబాబు మాట్లాడుతూ





సమాజం సమిష్టిగా కృషి చేయాలని అర్పణ జూనియర్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో, పిల్లలు బాధ్యతగా చదువుకోవాలని, ప్రేమ వివాహాలకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఆడపిల్లలు మోసపోతు న్నారని, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐ టి. క్రాంతి కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.మాణిక్యాలరావు, అడ్వకేట్ దుర్గ భవాని, సోషల్ వర్కర్ అక్బర్ ఆలీ, కోర్టు సూపర్నెంట్ పి.గుర్వి నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్ పర్యటనపై ఆంక్షలు విధించడం సబబు కాదు

**సీతారామపురం జులై 30 సూర్య న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గురువారం నెల్లూరు పర్యటన నేపథ్యంలో పోలీసులు



ఆంక్షలు వేధించడం సభకు కాదని నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దు కృష్ణమ రాజు మండిపడ్డారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అక్రమ కేసులతో నెల్లూరు జైలులో ఉన్న నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని కలిసి అనంతరం మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ని పరామర్శించేందుకు వస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనకు వైసిపి కార్యకర్తలు నాయకులు అభిమానులు హాజరు కావద్దని ఆంక్షలు విధించడం హేయమైన చర్యన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డికి కోట్ల మంది అభిమానులు ఉన్నారని ఇటువంటి ఆంక్షలతో అభిమానాన్ని అడ్డుకోలేరన్నారు. అక్రమ అరెస్టులతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భయపడరని, ప్రతి కార్యకర్తకు వైసిపి అండగా ఉంటుందన్నారు.

# ఎమ్మిగనూరు డిఎస్పీ గా ఎం.ఎన్.భార్గవి బాధ్యతలు

**ఎమ్మిగనూరు టౌన్ జులై 30 సూర్య న్యూస్:** ఎమ్మిగనూరు డిఎస్పీగా గ్రూప్ 1 అధికారిణి ఎమ్.ఎన్.భార్గవి బాధ్యతలు చేపట్టారు.పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన ఆమె



పిటిసి లో ట్రైనింగ్ తీసుకొని నేరుగా ఎమ్మిగనూరు కు పోస్టింగ్ వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరులోని డిఎస్పి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం భార్గవి మీడియాతో మాట్లాడుతూ ఈ సబ్ డివిజన్‌లోని ప్రధాన సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమెపేర్కొన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని,వాటిని సమర్థవంతంగా నివారించడానికి తన వంతు కృషి చేస్తానని భార్గవి హామీ ఇచ్చారు.ప్రజలకు ఎటువంటి సమస్యలున్నా నిర్భయంగా తన వద్దకు వచ్చి తెలియజేయాలని ఆమె స్పష్టం చేశారు.ప్రజల భాగస్వామ్యంతోనే శాంతిభద్రతలను పటిష్టం చేయగలమని, ప్రజల సమస్యల పరిష్కారానికి తన కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు.ఎమ్మిగనూరు ప్రాంతంలో నేరాల నియంత్రణ, ప్రజలకు భద్రత కల్పించడం తన ప్రధాన లక్ష్యమని భార్గవి ఈ సందర్భంగా తెలియజేశారు.

# మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభం

**తాళ్ళపూడి/ గోపాలపురం జూలై 30 సూర్య న్యూస్ :** మెగా రక్తదాన శిబిరాన్ని తహసిల్దార్ అజయ్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగినది అదేవిధంగా ఎంపీడీవో రాజ్ మనోహర్ వచ్చి రక్తదానం చేసిన వివిధ శాఖ ఉద్యోగులను వ్యవసాయదారులను వ్యాపారస్తులను రైతులను అభినందించడం జరిగినది. శిక్షణా సబ్ ఇన్స్పెక్టర్ శివ గణేష్ వచ్చి రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందించడం జరిగినది వారు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేసే కార్యక్రమాలు ఉన్నతమైనవని మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు అధ్యక్షులు ఫణి కిషోర్ జిల్లా బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ జోడల్ వెంకటేశ్వరరావు మండల బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ నెల్లి చంద్రశేఖర్, పూర్వ అధ్యక్షులు కృపా వరప్రసాద్, మానవతా సభ్యులు రాధాకృష్ణ, కీర్తి కుమార్ , గుబ్బ లక్ష్మణరావు, హేమంత్, కాట్రు తారక రమేష్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారందరూ మాట్లాడుతూ రక్తదానం చేసిన ప్రతి సభ్యునికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### మాజీ ఎంపీ సీతారాం...

## తన గతాన్ని మర్చిపోవద్దు

**భద్రాచలం ఎమ్మెల్యే తెల్లంపై అనుచిత వ్యాఖ్యలు సరికావు**

**ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసి చైర్మన్ పాయం**


**చర్ల జులై 30 సూర్య న్యూస్:** మాజీ ఎంపీ సీతారాం నాయక్ ప్రైమరీ విద్యాభ్యాసం 1970 సంవత్సరం ముందు స్కూల్ రికార్డులో ఏ కులం హెూదాలో చదువును అభ్యసన చేశారో... భద్రాచలం ఎమ్మెల్యే తెల్లంపై అనుచిత వ్యాఖ్యలు సరికావని ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసి చైర్మన్ పాయం సత్యనారాయణ దొర ప్రశ్నించారు. చర్ల మండలం బుధవారం సుందరయ్య కాలనీలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఇర్ప ప్రకాష్ దొర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 1976 సంవత్సరం తర్వాత ఓన్లీ డీఎస్టీ హెూదాలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్య అవకాశం కల్పించింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. 1976 సంవత్సరం నుండి ఎస్టీ, 6శాతం, ఏజెన్సీ ప్రాంత 2000 సంవత్సరం నుండి 100% రిజర్వేషన్ మెజార్టీ వర్గంగా విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ల అవకాశాలు లబ్ధి పొందింది నిజం కాదా..? నిలదీశారు. ఆదివాసి ముద్దు బిడ్డ భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావుపై కక్షపూరితంగా ఆరోపణలు చేయడాన్ని ఆదివాసి సమాజం సహించదన్నారు. రిజర్వేషన్ల హక్కులపై బహిరంగ చర్చకు సిద్ధమా... ముఖ్యంగా భారత రాజ్యాంగం ఐదో షెడ్యూలు 1950 తెలంగాణ రాష్ట్రంలో 9 ఆదివాసి తెగలకు దక్కవలసిన విద్య ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో ఆదివాసి సమాజం వెనుకబడి ఉన్నదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల ఫలాలు నిజమైన అర్హులకు అందించడంలో విఫలమయ్యారని, ఖరాఖండిగా ఆదివాసి హక్కుల కోసం ఉద్యమం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ పాలెం, నాగరాజు, ఇర్ప అరుణ్ కుమార్ పర్శిక, రాజు కారం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## నైతిక విలువలుకు మార్గదర్శి

**- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**


**వేంపల్లె జూలై 30 సూర్య న్యూస్ :** రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా ప్రజల మన్ననలు పొందిన భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కి ఇటీవల నైతిక విలువలు కమిటి చైర్మెన్ గా నియమితులవడం హర్షణీయమని వేంపల్లెకు చెందిన టీడీపీ నాయకులు జీవి రమణ, డాక్టర్ దేశం వెంకట సుబ్బారెడ్డి, వృషబాచలేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి లు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు పులివెందులలో ఎమ్మెల్సీ స్వగృహం నందు ఎమ్మెల్సీ ని కలిసి శాలువ, పూలదండలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం ఆయనకు ఆక్సీజన్ మొక్కను డాక్టర్ దేశం వెంకట సుబ్బారెడ్డి బహుమతిగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాంగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ప్రజలతో మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. పాలన పరంగ, సమన్వయం పరంగా మంచి మార్గదర్శకతను అందిస్తున్నారని తెలిపారు. ఆయనకు నైతిక విలువలు కమిటి చైర్మెన్ పదవి లభించడం ఆనందదాయకమని, ఇది సమాజానికి, నిజమైన సేవ చేసే నాయకునికి లభించిన గుర్తింపు అని కొనియాడారు. వేంపల్లె మండల మాజీ అధ్యక్షులు మల్లంగి భాస్కర్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు ఆర్ వి రమేష్, ఇడుపులపాయ చంద్రాయుడు, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, సింగారెడ్డి జయశంకర్ రెడ్డి లు కలిసి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ని శాలువ, పూలదండలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల టీడీపీ నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### వసతి గృహాలను సందర్శించిన

## వైకాపా నాయకులు


**చౌడేపల్లి జులై 30 సూర్య న్యూస్ :** మండలం లోని వసతిగృహాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు , మాజీ మంత్రి ,పుంగనూరు శాసనసభ్యులు డా పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మరియు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆదేశాల మేరకు సంక్షేమ హాస్టల్ల బాట కార్యక్రమం చౌడేపల్లి మండలంలో వైకాపా రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది,సాంఘిక సంక్షేమ శాఖ మరియు వెనుకబడిన కులాల బాలుర హాస్టల్ (వసతి గృహాలు) ను ఆయన పరిశీలించారు, అనంతరం విద్యార్థుల భోజన, వసతి సౌకర్యాల గురించి వారి సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, వారికి ఏ సమస్య వచ్చినా వైకాపా పార్టీ తరపున పోరాటంచేసి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు , విద్యార్థులు అన్ని రంగాలలోను ముందుకు రాణించి వారి తల్లి తండ్రులకు ,రాష్ట్రనికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి అని కోరారు , సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు సౌకర్యాల పట్ల ఎటువంటి నిర్లక్ష్యం చేయకూడదు అని సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మంజు నాథ్,బి. సి నాయకులు గోపీనాథ్, జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి నాగేంద్ర,విద్యార్థి నాయకులు వినోద్, మల్లికార్జున, గోవర్ధన్,గణేష్,తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎంఈఓ 1

### అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సామల

**పార్వతీపురం జూలై 30 సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఎ శ్యాం ప్రసాద్ ని ఎంఈఓ 1 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఎంఈఓ 1 అసోసియేషన్ డైరీ ని కలెక్టర్ కి అందచేశారు. ఈ సందర్భంగా డైరీలో అన్ని విషయాలు చక్కగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ అభినందించారని రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం తెలిపారు. అలాగే మన్యం జిల్లా విద్యా ప్రగతిలో ముందుండేలా ఎంఈవోలు కృషి చేయాలని కలెక్టర్ సూచించారని తెలిపారు.



# బాబు మోసాలను ప్రజాక్షేత్రంలో నిలదీయండి

**గ్యారెంటీ బాండ్లు చూపించి మోసాలు వివరించండి...కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో చేసింది శూన్యం**

**పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టు కుంటాం...వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ**

**క్రిష్ణగిరి జూలై 30 సూర్య న్యూస్:** రాష్ట్రంలో రెడ్ బుక్కురాజ్యాంగం నడుస్తుందని చంద్రబాబు నాయుడు మాటలు ఒట్టి బూటకమేనని ప్రజలు చంద్రబాబు చెప్పిన మాటలు విని ప్రజలు మోసపోతున్నారని వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీ దేవమ్మ అన్నారు. క్రిష్ణగిరి మండలంలోని ఎస్ హెచ్ ఎర్రగుడి గ్రామంలోనీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం క్రిష్ణగిరి మండల ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి, జడ్పిటిసి కేఈ సుభాషిని,మండల కన్వీనర్ ఆర్ బి వెంకట రాముడు,గ్రామ ఎంపిటిసి వై. చందన రెడ్డి వై. రాజశేఖర్ రెడ్డి సర్పంచ్ గిరిబాబు అధ్యక్షతన బాబు సూరిటి మోసం గ్యారెంటీ విస్తృత స్థాయి సమావేశం వారి ఆధ్వర్యంలో బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ హాజరయ్యారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే కు వైసిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసింది శూన్యమన్నారు. మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినప్రతిపథకాన్నీ కాపీ కొట్టి ప్రజలకు అందిస్తున్నా రని తెలిపారు. కులాలు మతాలు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో టిడిపి వాళ్లకే లాభాలు చేరుకునే విధంగా పథకాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఆనాడు చంద్రబాబు నాయుడు ప్రజలకు ఏమి హామీ ఇచ్చారు ప్రజ ల్లోకి తీసుకువెల్లి ప్రతి కార్యకర్త బాబు చేసిన మోసం గురించి



వివరించాలన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం నడు స్తుందన్నారు. లోకేష్ చేస్తున్న ఆగడాలకు హద్దే లేకుండా పోతోంది. కానీ వైయస్సార్సీపీ మాదిరిగా ప్రశ్నించే పార్టీ ఉ న్నంతకాలం వారి ఆగడాలు ఎంతోకాలం సాగవన్నారు. ఆరోజు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని జూన్ 2024 నుంచే త్రికరణ శుద్ధితో అమలు చేస్తామని చంద్రబాబు, పవ న్ కళ్యాణ్ సంత కాలు చేసి ఇచ్చిన గ్యారెంటి బాండ్లను వారికి చూపించాలి. ఎన్నికలకు ముందు బాండ్ల రూపంలో లెక్కలేసి ఇచ్చిన హామీలను వారికి గుర్తు చేయాలి. చంద్రబాబు అబద్ధపు హామీల వల్ల గతేడాది జరిగిన నష్టం లెక్కలతో సహా వారికి గుర్తుచేసి వారిని చైతన్యం చేయాలి. ఈరోజు , గ్రామ స్థాయిల్లోకి తీసుకెళదాం. మోసాల కారణంగా ప్రతి ఇంటికీ జరిగిన నష్టాన్ని వివరిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కన్వీనర్ తాపల కొత్తూరు వెంకటేశ్వర రెడ్డి, కటార్ కొండ మాధవరావు. .పోతుగల్లు వెంకటేష్ రామకృష్ణాపురం సుభాష్, సత్యం ఆగవేలి చిన్న మద్ది,తెలుగు వెంకటేష్, టీ గోకులపాడు. తిమ్మరాజు, కటారి కొండ సురేష్, మన్నెగుంట రాముడు,రామలింగం,సురేంద్ర, గుడంపాడు శ్రీనాథ్ రెడ్డి,గుండ్ల మల్లాపురం,కర్రె మద్దిలేటి, సుంకన్న,ఎస్ హెచ్ ఎర్రగుడి గ్రామ నాయకులు సురేష్, మౌలాలి,మూలాంటి మాదన్న, రాఘవేంద్ర,నారాయణరెడ్డి, మద్దిలేటి, వివిధ గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు

## పంపిణీ చేసిన ఎమ్మెల్యే జయరాం

**గుంతకల్లు జూలై 30 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని నక్కన దొడ్డి గ్రామం నందు ఐ.ఓ.సి.ఎల్ వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గుంతకల్లు నియోజక వర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి హాజరయ్యారు. ఈసంద ర్భంగా గుమ్మునూరు జయరాం ,గుమ్మనూరు నారాయణ స్వామి మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర వ్యాప్తంగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చే కార్యక్రమం అమలు పరిచారు. అదే విదంగా మన గుంతకల్లు నియోజకవర్గం లో ఐ.ఓ.సీ.ఎల్ వారు మహిళలకు న్యాక్ వారి ద్వారా ఉచిత శిక్షణ ఏర్పాటు చేసి దాదాపుగా 50 లక్షలు ఖర్చుతో నక్కన దొడ్డి మరియు చుట్టుపక్కల 4 గ్రామాల మహిళల కు ఉచితం గా కుట్టుమిషన్లు ఇస్తున్నారు. అందుకు ఐ.ఓ.సీ వారికి ధన్యవాదములు అని తెలిపారు. కుట్టు మిషన్ తో పాటు సిర్టిఫికెట్ కూడా అందించడం జరిగింది. శిక్షణ పొందిన మహిళలు స్వయంగా తమ కాళ్ళమీద తాము బతకడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు మండలం మరియు పట్టణం కూటమి నాయకులు మరియు కార్యకర్తలు మరియు ఐ.ఓ.సీ సిబ్బంది పాల్గొన్నారు.



### ఏడాది పాలన సూపర్ 6 అమలుపై ప్రజలకు ప్రత్యక్షంగా వివరణ:ఎమ్మెల్యే

**నందికొట్కూరు జూలై 30 సూర్య న్యూస్:** మిద్తూర్ మండలం పీర్సాహెబ్ పేట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా సమావేశమై కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో తెలుగుదేశం నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యక్రమాలు వివరించి, ఏడాదిలో ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేస్తారో అనే అంశాలను ప్రజలకు వివరించారు. ప్రజాప్రతినిధులు కరపత్రాలు పంచుతూ ఇంటింటికి తిరిగారు, సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం ప్రజల భాగస్వామ్యంతో సమర్థవంతమైన పాలనను కూటమి ప్రభుత్వం అందించడమే లక్ష్యం అని అన్నారు. ప్రతి సమస్యపై సమగ్ర దృష్టితో స్పందించడమే కాకుండా, ప్రజల అభిప్రాయాలను పరిపాలనా విధానాలలో కీలకంగా తీసుకోవడం, వాటిని దృష్టిలో ఉంచుకుని పాలనలో మార్పులు చేయడం జరుగుతుంది. అన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఉపాధి కూలీల సంఖ్యను పెంచండి


**సీతారామపురం జులై 30 సూర్య న్యూస్ :** ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీవో ఎం. సాయి ప్రసాద్ ఉపాధి హామీ సిబ్బందికి తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో ఆయన సాధారణ సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలసలను నివా రించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు సంయుక్తంగా ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఉపాధి హామీ పనులలో కూలీల సంఖ్యను పెంచాలన్నారు. హౌసింగ్ లబ్ధిదారులకు ఉపాధి హామీ నిధులు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం పెండింగ్ లో ఉన్న హౌసింగ్ కాలనీల లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు వేతనాలు పడేలా వేగంగా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశానికి హాజరుకాని క్షేత్ర సహాయకులపై చర్యలు చేపట్టేలా మెమోలు అందిస్తామన్నారు. ప్రభుత్వం కేటాయించిన ప్రకారం కూలీల చేత పనులు చేయించి గరిష్ట వేతనం సుమారు 307 రూపాయలు పడేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పంచాయతీలో ఉపాధి హామీ పనుల అంచనాలను తయారు చేయించి వేగంగా కూలీలకు పనులు పెట్టాలన్నారు. అదేవిధంగా పంచాయతీల తీర్మానాలను ఎప్పటికప్పుడు క్షేత్ర సహాయకులు అందించాలన్నారు. క్షేత్ర సహాయకులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్యామలాదేవి, సిఓ రాజు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



### జనాధరణ పొందిన యల్లకుంట్ల శివకుమార్

**పండుగలా అంత్యక్రియలు**

**చౌడేపల్లి జులై 30 సూర్య న్యూస్ :** మండలంలోని పెద్ద యల్లకుంట్లకు చెందిన మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు తోటిశివకుమార్ (36) గత కొద్ది రోజులు గా అనారోగ్యం తో బాదపడుతూ బుదవారం ఉదయాతూర్పం ఒంటి గంటకు మృతి చెందాడు. అతను గతంలో చేసిన సేవలను గుర్తించిన ప్రజలు చిత్తూరు జిల్లా నుండి నే కాకుండా ఇతర జిల్లాల నుండి వేలాది సంఖ్యలో అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఆయనకు ఘనంగా నివాళ్ళు అర్పించారు. గ్రామంలో ప్రతి ఇంటి నుండి చిన్నా పెద్ద అందరూ పాల్గొన్నారు. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా అతని మిత్రబృదం స్మారక స్థూపం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.



# ప్రతి బ్యాంకు బ్రాంచ్‌లోనూ క్రెడిట్ డే నిర్వహించాలి

**కౌలు రైతులకు రుణాల మంజూరును వేగవంతం చేయండి**

**బ్యాంకులు బ్రాంచ్‌ల వారీగా సీసీఆర్‌సీ పంట రుణాల లక్ష్యాలు:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ బ్యూరో జులై 30 సూర్య న్యూస్ :** సీసీఆర్‌సీ కార్డులున్న ప్రతి అన్నదాతకూ సత్వరం పంట రుణాలు మంజూరు చేయాలని ఇందుకు ప్రతి బ్యాంకు బ్రాంచ్‌లో క్రెడిట్ డే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బ్యాంకర్లకు సూచించారు. సీసీఆర్‌సీ కార్డులున్న కౌలు రైతులకు సాగు రుణాల మంజూరుపై కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి బుధవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌలు రైతులకు 56 వేల సీసీఆర్‌సీ కార్డుల జారీ లక్ష్యం కాగా ఇప్పటికే 42,415 కార్డులు అందించడం జరిగిందని, ఈ నేపథ్యంలో వారికి సత్వరం బ్యాంకులు రుణాలు అందించేందుకు చొరవ చూపాలన్నారు. రుణాలు పొందడం వారి హక్కు అని.. దీన్ని దృష్టిలో ఉంచుకొని బ్యాంకులు.. బ్రాంచుల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు కృషిచేయాలన్నారు. సీసీఆర్‌సీ రుణాల మంజూరు అనేది బ్యాంకుల పనితీరుకు కీలక ప్రగతి సూచిక అని.. ఇందులో మెరుగైన పనితీరు కనబరిచిన బ్యాంకులు, బ్రాంచులకు తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక రంగ వృద్ధికి, రైతులు, కౌలు రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని పేర్కొన్నారు.




చాలా అంశాల్లో ఎన్టీఆర్ జిల్లా ముందంజలో ఉంటోందని, సీసీఆర్‌సీ కార్డులపై రుణాల మంజూరులోనూ జిల్లాను ముందు వరుసలో నిలపడంలో బ్యాంకులు భాగస్వాములు కావాలన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు కూడా కౌలు రైతులు పంట రుణాలు పొందడంలో సహాయసహకారాలు అందించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. తుపాన్లు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వివిధ పంటలకు బీమా పరిహారం పొందేందుకు అందుబాటులో ఉన్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై), పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత పంట బీమా పథకం (ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్)ను రైతులు స్వచ్ఛం దంగా సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించా లన్నారు. వ్యవసాయ భూమి కలిగిన యజమానులు, సీసీఆర్‌సీ కార్డులు పొందిన సాగుదారులు పథకాల్లో చేరేందుకు అర్హులని వివరించారు. బ్యాంకుల నుంచి పంట రుణం పొందిన రైతులకు రుణంతో పాటు విజ్ఞప్తి మేరకు బీమా ప్రీమియం కూడా మంజూరు చేయడం జరుగుతుందని.. అదేవిధంగా పంట రుణం తీసుకోని రైతులు కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్‌సీ), బ్యాంకుల్లో ప్రీమియం చెల్లించి, జాతీయ పంట బీమా పోర్టల్ (ఎన్‌సీఐపీ)లో నమోదు చేసుకొని పథకంలో చేరవచ్చుని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, వివిధ బ్యాంకుల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 31 జూలై, 2025

## నిమ్మలకుంట తోలుబొమ్మను ఎమ్మెల్సీకి బహుకరించిన కళాకారుడు

**పులివెందుల టౌన్ జూలై 30సూర్య న్యూస్:** పట్టణంలోని ఎమ్మెల్సీ స్వగృహం నందు ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మ కళాకారుడు



కుల్లాయప్ప బుధవారం నిమ్మల కుంట తోలుబొమ్మను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి బహుకరించారు. శ్రీ సత్య సాయి జిల్లా, ధర్మవరం మండలం, నిమ్మల కుంట గ్రామంలోని తోలుబొమ్మ కళాకారులైన దలవాయి కులా యప్ప, దలవాయి శివమ్మలు హస్తకళల విభాగంలో ఇటీవలనే జాతీయ అవార్డులను పొందారు. ఢిల్లీలో జరిగిన హస్తకళల ప్రదర్శనలో ఒకే కుటుంబానికి చెందిన తల్లి, కొడుకులు అయిన ఈ తోలుబొమ్మ కళాకారులకు జాతీయస్థాయిలో అవార్డులు లభించడం పట్ల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి వారిని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాచీన కళలు అంతరించిపోకుండా కాపాడుకుంటూ తల్లి కొడుకులు దలవాయి శివమ్మ, దలవాయి కులాయప్పలు శ్రీకృష్ణ చరిత విశ్వరూప హనుమాన్ వంటి కళాఖండాలను రూపొందించి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఇలాంటి వారి స్ఫూర్తితో యువత ప్రాచీన కళలను కాపాడుకునే చొరవ తీసుకోవాలని ఎమ్మెల్సీ ఆకాంక్షించారు. దేశస్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఖ్యాతి తెచ్చినందుకు వారిని ప్రశంసించారు. అనంతరం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి దలవాయి శివమ్మకు ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డు ఎంపికకు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

## నేచర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ... అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వేడుకలు

**అరకు జూలై 30 సూర్య న్యూస్ :** మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారము నేచర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం





సందర్భంగాఅవగాహన సదస్సు నిర్వహించి కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఉద్దేశించి తెలియా పరుస్తూమానవ అక్రమ రవాణా వ్యవస్థీకృత నేరంఈ దోపిడిని అంతం చేద్దాం అనే నినాదంతో జిల్లాలో మానవ అక్రమ రవాణా మరియువెట్టి చాకిరి నిర్మూలనకై అందరూ కృషి చేయాలని దీని కొరకు జిల్లా స్థాయిలో ఉన్న ప్రభుత్వ సంస్థలు మరియు ప్రజలు అవగాహన కలిగి ఉండాలి. 2024 నివేదిక ప్రకారం అక్రమ రవాణా బాధితుల్లో 61% మంది మహిళలు మరియు బాలికలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు, వీరిలో 90% మంది లైంగిక దోపిడీకి పాల్పడుతున్నారు. కూలీలకు అప్పుబెదిరింపు హింస పనికి తగ్గ సరైన వేతనాలు ఇవ్వకుండా ఇబ్బంది. జరిగినప్పుడు ప్రభుత్వాలు సంస్థలు మరియు వ్యక్తులతో సహా అన్ని రంగాల మద్దతు కూడగట్టుకుని బాధితులకు అండగా ఉండాలని ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాలని జిల్లా స్థాయిలో మానవ అక్రమ రవాణా మరియు వెట్టిచాకిరి నిర్మూలనకై డిఎల్ఎస్ఎ ,ఆర్డిఓ ,లేబర్ డిపార్ట్మెంట్, పోలీస్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, ఎడ్యుకేషన్, మొదలైన ప్రభుత్వ సంస్థలతో నేచర్ ఎన్జీవో , ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ తో కలిసిమానవ అక్రమాణ నివారణ పై ఉక్కుపాదం మోపాలని తెలియపరచారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సరస్వతి వారి సిబ్బంది నేచర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు.టి సంతోష్ కుమార్,బి కృష్ణబాబు,సునీల్ అద్దు, కొండప్పా, మొస్య, నగేష్, పద్మ,శైలజ, హిమబిందు. విద్యార్థినులు పాల్గొన్నారు.

## బ్యాంకులలో కట్టుదిట్టమైన... భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి

### ఎస్ఐ తిరుపాల్ నాయక్

**వేంపల్లె జూలై 30 సూర్య న్యూస్ :** ఏటీఎం, బ్యాంకులలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడుతున్న నేపథ్యంలో వేంపల్లె లోని పలు బ్యాంకు మేనేజర్ లకు పలు



సూచనలు జారీ చేసినట్లు ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఉత్తర్వుల మేరకు, డిఎస్పీ మురళి నాయక్ , సీఐ నరసింహులు ఆదేశాల మేరకు వేంపల్లి లో వున్న బ్యాంకు మేనేజర్ లతో వేంపల్లి పోలీస్ స్టేషన్ నందు సమావేశం నిర్వహించారు. జూలై 28 వ తేదీన తెల్లవారు జామున సుమారు 2:00 గంటల సమయంలో హిందూపురం, ఎస్బిఐ తూమ కుంట బ్రాంచ్ నందు గుర్తు తెలియని దొంగలు బ్యాంకులో చొరబడినట్లు , 11.4 కిలోల బంగారం మరియు 38 లక్షల నగదు చోరీకి గురైనట్లు వారికి వివరించారు . ఈ నేపథ్యంలో బ్యాంకు మేనేజర్ లకు బ్యాంకులో మరియు ఏటిఎమ్ సెంటర్స్ నందు చోరీల నివారణ కోసం తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాంకు, ఏటిఎమ్ సెంటర్స్ ఆవరణలో సీసీ కెమెరాలు పూర్తిగా అమర్చబడి, సక్రమంగా పనిచేస్తుండాలని అన్నారు. అత్యవసర సమయంలో స్పందించే విధంగా అలారం వ్యవస్థ ఉండాలని, బ్యాంకు, ఏటిఎమ్ సెంటర్స్, ప్రాంగణంలో రాత్రి పూట సెక్యూరిటీ గార్డు విధిలో ఉండేలా చూడాలని అన్నారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులను గమనించినపుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు.

## ఎల్లార్తిలో పారిశుద్ధ్య పనులు ప్రారంభం

**హొలగుంద జూలై 30 సూర్య న్యూస్:** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులను పంచాయతీ సిబ్బంది చేపట్టారు.



గ్రామంలోని మురికి కాలువలు శుభ్రం చేసి, మురికి నీరు నిలవ కుండా పరిశుభ్రతను పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే బస్టాండ్ వద్ద చెత్తాచెదారాన్ని తీసి మురికి నీళ్ల డ్రైనేజీలలో సక్రమంగా పారే విధంగా శుభ్రం చేయించారు. ప్రజలకు పారిశుధ్యం మరియు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా


**కర్నూలు జూలై 30సూర్య న్యూస్ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చేసే కార్యక్రమం అయినప్పటికీ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణను అత్యంత జాగ్రత్తగా చేయాల్సి ఉంటుందని తెలిపారు. షామియానా, ఆహ్వాన పత్రికల ముద్రణ తదితర ఏర్పాట్లతో పాటు ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లను చూసుకోవాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు.. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని కర్నూలు ఆర్డీవో ను ఆదేశించారు. కర్నూలు ఆర్డీఓ తో సమన్వయం చేసుకొని కార్యక్రమ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కర్నూలు రూరల్, అర్బన్, కల్లూరు తహసిల్దార్ లను ఆదేశించారు.. అన్ని శాఖల నుండి ప్రభుత్వ పథకాల వివరాలను తీసుకొని ప్రసంగం తయారు చేయాలని, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ఏర్పాట్లను చూసుకోవాలని సమాచార శాఖ అధికారిని ఆదేశించారు.. ఎక్కువ సేపు పిల్లలు ఎండలో నిలబడకుండా



45 నిమిషాల లోపు సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు.. బ్యారికేడింగ్ వంటి ఏర్పాట్లతో పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ ను వేడుకలకు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు...జాతీయ పతాకావిష్కరణ, పరేడ్ నిర్వహణకు పోలీస్ శాఖ ఏర్పాట్లను చేయాలన్నారు.. పెరేడ్ గ్రౌండ్స్ లో త్రాగు నీటి ఏర్పాట్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్ కిట్, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని డీఎంహెచ్ఓ ను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు.. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తున్న వారికి ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ఆగస్టు 10 వ తేదీ లోపు వ పేర్లను డిఆర్ఓ కు పంపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిఆర్డిఎ, డ్వామా, హౌసింగ్, వ్యవసాయ శాఖ, డిఎంహెచ్ఓ, సర్వ శిక్ష అభియాన్, ఇరిగేషన్, అటవీ శాఖ, పోలీస్, డిటిసి, డిఎస్ఓ లు ప్రభుత్వ పథకాల అమలును ప్రతిబింబిస్తూ శకటాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఐసిడిఎస్ పిడి, సమాచార శాఖ, పశు సంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఉద్యాన వన శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, ఏపీఎంఐపి, డిఎస్ఓ, అగ్నిమాపక శాఖ, విభిన్న ప్రతిభావంతుల శాఖ, ఈడి ఎస్సి కార్పొరేషన్, ఈడి బీసీ కార్పొరేషన్, మైనారిటీ సంక్షేమ శాఖ లు ప్రభుత్వ పథకాల అమలును ప్రతిబింబిస్తూ స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు జూలై 30 సూర్య న్యూస్:** మిడుతూరు మండలం పీర్ సాహెబ్ పేటకు చెందిన వెంకట లక్ష్మయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 24,041



మంజూరయ్యాయి. అందుకు సంబంధించిన చెక్కును ఎమ్మెల్యే గిత్త జయసూర్య బాధితుడు లక్ష్మయ్యకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోన్న పేదలకు అనారోగ్య పరిస్థితులు మరింత భారం కాకూడదనే ఆలోచనతోనే కూటమి ప్రభుత్వాధినేతలు గతంలో ఎన్నడూలేని విధంగా ఎన్టిఆర్ వైద్యసేవల్ని అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. అయితే ఆ సేవల పరిధిలోకి రాని వైద్యసేవలను కూడా పేదలకు అందాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి సీఎంఆర్ఎఫ్ నిధి ద్వారా పేదలకు వరమని అన్నారు. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. లబ్ధిదారుడు ఎమ్మెల్యేకు, సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీఎం సహాయ నిధులు నిరుపేదలకు కొండంత అండగా ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలోకూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

## బీజేపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్గా గొల్లోరి బలరాం

**అరకు /అల్లూరి జూలై 30 సూర్య న్యూస్ :** బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా అరకు నియోజకవర్గానికి చెందిన గొల్లోరి బలరాం నీ



నియమించినట్లు బుధ వారం బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా అధ్య క్షులు మతం శాంత కుమారి తెలిపారు, గొల్లో రి బలరాం గతంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి గా అరకు మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి గా, అరకు నియోజకవర్గం బీజేపీ సోషల్ మీడియా కో కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించారు,గొల్లోరి బలరాం మాట్లాడుతూ తనకు పార్టీ ఇచ్చిన గురుతర బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, తనకి బాధ్యతలు ఇచ్చిన జిల్లా అధ్యక్షులు మతం శాంత కుమారి, కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుస ఉమా మహేశ్వర రావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు పాంగి రాజారావు, ట్రైకర్ బోర్డు సభ్యులు కూడా కృష్ణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డోంబు నాయుడు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు స్వాభి రామ్ చందర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు తదితరులకు ధన్యవాదములు తెలిపారు.

## భార్యపై అనుమానం... నాపరాయితో నరహత్య


**తూర్పుగోదావరి /రాజానగరంజూలై 30సూర్య న్యూస్:** భార్యపై అనుమానం పెంచుకుని కిరాతకంగా హత్యకు పాల్పడ్డ భర్తను రాజానగరం పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలోని కొంతమూరు గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. నర్సీపట్నం మండలం గిడుగూరుకు చెందిన వేమగిరి మాణిక్యం (32)కు, కొంతమూరులో నివాసం



ఉంటున్న ఉషారాణి (28)కు పదేళ్ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు సంతానము – తొమ్మిదేళ్ల కుమారుడు నిహాంక్, ఏడేళ్ల కుమార్తె నిస్సీ ఉన్నారు. ఇటీవల కొంతకాలంగా భార్యపై అనుమానంతో మాణిక్యం తరచూ గొడవపడుతూ వచ్చాడు. నెల రోజుల క్రితం ఉషారాణి పోలీసులకు ఫిర్యాదు చేయగా, అప్పటి నుంచి మాణిక్యం ఇంటికి రాకుండా బయట తిరుగుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ఇంటికి వచ్చిన మాణిక్యం భార్యతో తీవ్ర వాగ్వాదానికి దిగాడు. తరువాత ఊహించని విధంగా నాపరాయితో ఆమె మెఖంపై దాడి చేశాడు. తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో పడి ఉషారాణి కొట్టుమిట్టాడుతుండగా భయపడ్డ పిల్లలు దగ్గర్లో ఉన్న అమ్మమ్మ ఇంటికి పరుగులు తీశారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆమెను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. విషయాన్ని పట్టుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రెండు రోజులకే నిందితుడిని కొంతమూరు బ్రిడ్జి వద్ద పట్టుకొని కోర్టులో హాజరు పరిచారు. నిందితుడిని త్వరితగతిన పట్టుకున్నందుకు రాజానగరం సిఐ ఎస్. ప్రసన్న వీరయ్య గౌడ్, ఎస్ఐ కేవి నాగార్జున, పి. నారాయణమ్మ, హెడ్ కానిస్టేబుల్ సురేష్ బాబు, రాంప్రసాద్, కానిస్టేబుల్ అశోక్‌లను డిఎస్పీ వై. శ్రీకాంత్, ఎస్పీ నరసింహ కిషోర్ ప్రశంసించారు. రాజానగరం పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఈ విషయాలు వెల్లడించారు.

## పట్టణంలో ఇస్కాన్ టెంపుల్ నిర్మాణం

**ఆదోని జూన్ 30సూర్య న్యూస్ :** నియోజకవర్గ పరిధిలో కపటి గ్రామం నందు మోహన్ రెడ్డి ట్రేడర్స్ ఫామ్ హౌస్ ఎదురుగా ఇస్కాన్ టెంపుల్ నిర్మించడానికి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి గారు 58 సెంట్లు స్థలాన్ని విరాళంగా ఇవ్వడం జరిగింది. అలాగే మోహన్ రెడ్డి గారు ఇతరులు స్థల దాతలు కలిసి 120 సెంట్లు ఇవ్వగా మొత్తం 1.78 సెంట్లలో దేవాలయాన్ని నిర్మించుటకు ఇస్కాన్ దేవాలయం పెద్దలకి ఈ స్థలాన్ని అప్పగించడం జరిగింది.



మాజీ ఎమ్మెల్యే కోరగా దేవాలయాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరడమైనది. దేవాలయ నిర్మాణంలో పట్టణంలోని ప్రముఖులు వ్యాపారవేత్తలు అందరూ భాగ్యస్యములై నిర్మించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధుసూదన్ , ఇస్కాన్ కిరణ్, చంద్రశేఖర్, సురేష్, విశ్వహిందూ పరిషత్ నాయకులు బసవన్న గౌడ్, ప్రతాప్ స్వామి, విరుపాక్షి స్వామి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి,అశోక్ నంద రెడ్డి, సుబ్బారెడ్డి, గుర్రెడ్డి, నారాయణ, భాస్కర్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# నీరు వృధాగా పోతున్న పట్టించుకోని అధికారులు: సిపిఎం

**నందికొట్కూరు జూలై 30 సూర్య న్యూస్:** పగిడ్యాల మండలంలోని నెహ్రూ నగర్ గ్రామంలో కిందిపేట కాలనీలో జేఎల్ ఆర్ సి చిన్న ట్యాంకి ద్వారా గత పది సంవత్సరాల నుండి నీరు వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదని సిపిఎం మండల కన్వీనర్ పి.పక్కిరి సాహెబ్ఆరోపించారు. బుధవారం సిపిఎం పార్టీ బృందం వృధాగా పోతున్న వాటర్ ట్యాంకిని కాలనీ వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం కన్వీనర్ పి, పక్కిరి సాహెబ్, సిపిఎం నాయకురాలు కే ఈశ్వరమ్మ మాట్లాడుతూ, గత పది సంవత్సరాల నుండి చిన్న వాటర్ ట్యాంకు ద్వారా నీరు వృధాగా ఇండ్లముందుపోతున్న





నీరు నిలిచి పాచి పట్టడంతో పిల్లలు వృద్దులు నడవలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. పాచి పట్టిన నీటిలో దోమలు వ్యాప్తి చెంది రాత్రి సమయంలో దోమలతో నిద్ర పట్టడం లేదన్నారు. ఈ దోమల వల్ల అంటు వ్యాధులకు గురవుతున్నారు రాత్రి సమయంలో ఇండ్లలోకి విష సర్పాలు చంచరిస్తున్నాయి వీటితో ప్రజలు భయభ్రాంతులుగా గురవుతున్నారు, వాటర్ ట్యాంకి దగ్గర పాచి పట్టడంతో అక్కడికి నీళ్లకు వెళ్లిన వారు కాలు జారిపడి గాయాలకు గురవుతున్నారు, ఈ విషయాన్ని పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన అధికారులు కాలనీ వైపు చూడడం లేదన్నారు. కావున తక్షణమే పై అధికారులు స్పందించి వృధాగా పోతున్న నీటిని అరికట్టి, కాలనీవాసుల ఆరోగ్యాలను కాపాడాలని వారు కోరారు, లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాలనీ ప్రజల్ని సమీకరించి గ్రామంలో ఉన్న సచివాలయాన్ని దిబ్బంధం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కురువ బీరమ్మ, శ్రీనివాసులు, శ్రీరాములు, కాలనీ వాసులు, రామచంద్రుడు,వీరమ్మ, సుశీలమ్మ, భూలక్ష్మి, వెంకట లక్ష్మమ్మ, మల్లమ్మ, సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ దొడ్డిలో పొలం పిలుస్తోంది

**సి బెళగల్ జులై 30 సూర్య న్యూస్ :** మండలంలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామ రైతు సేవా కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు వ్యవసాయ సహాయ సంచాలకులు రెగ్యులర్ ఏడిఏ, ఎన్ .సాల్ రెడ్డి పొలం పిలుస్తుంది అనే కార్యక్రమంలో విచ్చేశారు. క్షేత్రస్థాయిలో పత్తి పంటలను పరిశీలించడం జరిగినది పత్తి పంటలో ప్రస్తుతం గులాబీ రంగు పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వ్యవసాయ అధికారి మరియు రైతులకు వివరించారు. ముఖ్యంగా పత్తి పంటలో పచ్చపురుగు, తెల్ల దోమ మరియు పేనుబంక నివారణకు ఒక లీటర్ నీటికి ఐదు గ్రాముల అసిటామ ప్రైడ్ మరియు ఒక లీటర్ నీటికి రెండు గ్రాముల తయోమితాక్సిమం పిచికారి చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా రైతులతో మాట్లాడుతూ యూరియాను రైతులకు పంపిణీ చేశారు. రాబోయే కాలంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఖచ్చితంగా ప్రతి రైతు నానో యూరియా మరియు నానో డీఏపీ వాడకాన్ని ఉపయోగించాలని ఎడిఏ గారు రైతులకు తెలియజేశారు. దీనివలన రవాణా ఖర్చులు మరియు రైతులకు శ్రమ తగ్గుతుందని తెలిపారు. రైతులకు ఉద్యానవన అధికారి మదన్ మోహన్ గారు ఉల్లి మరియు ఉద్యాన పంట సాగులో సలహా సూచనలు పాటించాలని రైతులకు తెలియజేశారు అనంతరం రైతులకు మినుములను మినికిట్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈఓ హిమబిందు మరియు విహెచ్ఎ హనీఫ్ ఎంపీఈఓలు భాస్కర్, వెంకటేశ్వర్లు మరియు రైతులు పాల్గొన్నారు.





### ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో

# పరిశుభ్రత శూన్యం

**ఎంఈఓ కార్యాలయం మరియు జెడ్ పి హైస్కూల్ ఆవరణలో అపరిశుభ్రత:డివైఎఫ్ఐ**

**దేవనకొండ జూలై 30 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని జెడ్ పి హైస్కూల్ మరియు ఎంఈఓ ఆఫీస్ ఆవరణలో కాలి మద్యం బాటిళ్లు, ముళ్ళ కంపులు డ్రైనేజీ నీరు చెత్తా చెదారం ను పరిశీలించి వెంటనే శుభ్రపరచాలని తాగునీరు సమస్యలు చేపట్టాలను, కంపను, చెత్తను తొలగించాలని డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శుల మహేంద్ర, కే.శ్రీనివాసులు, మండల సహాయ కార్యదర్శి నాగేంద్రలు డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణంలో మండల విద్యాధికారి ఆవరణంలో మధ్యభాటీలు డ్రైనేజీ కంపలు ఉండటం ఆశ్చర్యకరంగా ఉందని వారు పేర్కొన్నారు అదేవిధంగా విద్యార్థులకు స్కూలు వెనుక భాగంలో ముళ్ల కంపులు ఉండటంవల్ల స్కూల్ ఆవరణలోకి పాములు, తేలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో విద్యార్థులకు జరగరానిది జరిగితే ప్రభుత్వ అధికారులే బాధ్యత అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు వీరన్న, హనుమంతు, చిన్న, రవి కృష్ణ, మహేష్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.






### దేవాదాయ,రోడ్లు భవనాల శాఖ మంత్రులకు ఆశీర్వచనములు అందించిన

# కొత్తూరు దేవస్థానం అర్చకులు

**పాణ్యం జులై 30సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం సిబ్బంది మరియు అర్చకులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,రోడ్లు,భవనాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి వారిని దేవాదాయ శాఖ అధికార సిబ్బంది మరియు అర్చకులు బుధవారం నాడు మర్యాద పూర్వకంగా కలసి వేద మంత్రములతో ఆశీర్వచనములు అందించారు. కొలిమిగుండ్ల మండలంలోని సిమెంట్ ఫ్యాక్టరీ నందు సుమారు 7 కోట్ల రూపాయలతో నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయకుంభాభిషేకమునకు ముఖ్య అతిథులుగా హాజరైన వారికి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గృహమునందు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ గురు ప్రసాద్, నంద్యాల జిల్లా దేవాదాయ శాఖ అధికారి మోహన్,అనంతపురం జిల్లా అధికారి తిరుమల రెడ్డి,కొత్తూరు దేవస్థానం ఈవో రామకృష్ణ,యాగంటి దేవస్థానం ఈవో పాండు రంగా రెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ స్వామి, కిట్టయ్య స్వామి,కొత్తూరు గ్రామ టిడిపి నాయకుడు మిలటరీ సుబ్బారెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మాలలు శాలువల తో ఘనంగా సత్కరించి వేద మంత్రములతో ఆశీర్వచనములు అందజేశారు.



# నిజాయితీ చాటుకున్న శ్రీధర్ స్వామి దంపతులు

**మంత్రాలయం జూలై 30 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న ఈనాడు విలేఖరి శ్రీధర్ స్వామి,సుధామణి దంపతులు నిజాయితీ చాటుకున్నారు. శ్రీ పరిమళ విద్యానికేతన్ లో వీరి దంపతుల కుమార్తె అయిన జే.హరిప్రియ మూడవ తరగతి చదువుతున్నది. అదే పాఠశాలలో చదువుతున్న నందవరం మండలం కైరవడికి చెందిన సుజాత కుమారుడు గణేష్ అనే విద్యార్థికి చెందిన తల్లికి వందనం డబ్బులు13వేల రూపాయలు సుధామణి బ్యాంకు ఖాతాలో జమాయ్యాయి. సుధామణి, శ్రీధర్ స్వామి దంపతులకు ఇద్దరు పిల్లలకు చెందిన 26 వేల రూపాయలే కాకుండా మరొక 13 వేల రూపాయలు అదనంగా తమ ఖాతాలో జమ కావడంతో పాఠశాలకు వెళ్లి విచారించారు. గణేష్ కి చెందిన రూ 13వేల రూపాయలు సుధామణి ఖాతాలో జమకావడంతో, గణేష్ కు సంబంధించిన 13 వేల రూపాయలను హరిప్రియ తల్లి అయిన సుధా మణి 13 వేల రూపాయలను గణేష్ తల్లి అయిన సుజాతకు బుధవారం పాఠశాలలో ఎస్ఐ శివాంజల్ చేతుల మీదుగా గణేష్ తల్లి సుజాతకు అందజేశారు. తమకు చెందిన డబ్బులు 13 వేల రూపాయలను నిజాయితీగా అందజేసిన సుధామణి దంపతులను సుజాత మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సంజీవ దేశాయ్, తదితరులు ఉన్నారు.



# పూసుగుప్పలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**సాగునీటి సమస్య తీర్చేందుకు పూసువాగుపై చెక్ డాం నిర్మించాలి**

**పురిటి నొప్పులు పడుతున్న పంచాయతీ భవన నిర్మాణం పూర్తి చేయించాలి...సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

**చర్ల జులై 30 సూర్య న్యూస్ :** ఏజెన్సీ మారుమూల ప్రాంతమైన పూసుగుప్పలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, త్రాగు సాగు విద్య వైద్యం అంతర్గత రహదారులు కల్పనకు ప్రభుత్వ అధికారులు చొరవ చూపాలని సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సమస్యల అధ్యయనంలో భాగంగా మండల పరిధిలోని పుసుగుప్ప గ్రామపంచాయతీని ఆయన సందర్శించి అక్కడ ఉన్న ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా యువతతో ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో ఆర్డీవో మండల అధికారుల సైతం కలిసి దరఖాస్తులు చేయవలసి ఉంటుందని సంబంధిత అధికారులు స్పందించకపోతే దశలవారీ పోరాటాలు చేసి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళన నువ్వు చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. తొలుత స్థానిక యువత మాట్లాడుతూ రెండు అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణం పూర్తి కాలేదని మూడు మంచినీరు ట్యాంకులు ఉన్నప్పటికిని ఒక్క ట్యాంక్ మాత్రమే ప్రజా దాహార్తి తీర్చడానికి ఉపయోగంగా ఉందని తెలిపారు. సీనియర్ కామ్రేడ్ వుయిక రామకృష్ణ మాట్లాడుతూ పూసుకుప్ప గ్రామానికి నలుదిక్కుల సాగునీరు ఉన్నప్పటికిని సేద్యానికి ఉపయోగపడటం లేదని పూసు వాగుపై చెక్ డాం నిర్మిస్తే కానీ గ్రామాల్లో ఉన్న సుమారు 2000 ఎకరాల పంట పొలాలు సాగులోకి వస్తాయని అన్నారు. సమృద్ధిగా సాగునీరు ఉన్నప్పటికిని వానొస్తే పంది ఎండ వస్తే ఏంది అన్న చందంగా ఆకాశవాయి పంట పొలాలు తయారయ్యాయని సాగునీటి సమస్య తీర్చడానికి సంబంధిత అధికారులు దృష్టి సారించి సాగునీటి ఎద్దటి తీర్చాలని అన్నారు. పునాదుల్లోనే పురిటి నొప్పులు పడుతున్న పంచాయతీ భవన నిర్మాణం పూర్తి చేపించాలని పంచాయతీ భవనం లేక పాలన కష్టతరమవుతుందని ప్రజల సమస్యలు తీర్చడానికి పంచాయతీ భవనం అత్యంత అవసరం దానిని గుర్తించి సమస్యలన్నిటిని జిల్లా కలెక్టర్ చొరవ చూపి పరిష్కరించాలని మచ్చ కోరారు. ముద్దు పేట అంగనవాడి భవనం సైతం మధ్యలోనే నిర్మాణం ఆగిపోయిందని ఈ గ్రామంలో తాగునీటి సమస్య జటిలంగా ఉందని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్యశాలలో వైద్యుడు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, అన్ని సమస్యలు సంబంధిత అధికారులు చొరవ చూపి పరిష్కరించకపోతే దశలవారీ పోరాటాలకు సి పి ఐ( ఎం )వెనకాడ పోదని మచ్చ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కే. బ్రహ్మచారి రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి మచ్చ రామారావు మండల కమిటీ సభ్యులు పొడుపు కంటి సమ్మక్క బందెల చంటి దొడ్డి హరి నాగవర్మ బుడుగుల సారోని వరదల వరలక్ష్మి భీమ గోని నవీన్ పసుపు శాఖ కార్యదర్శి గుండి చిన్నబి, స్థానిక యువత మీడియం రాంబాబు, రమేష్ రాజు, నాగేశ్వరరావు గంగయ్య, అందయ్య,ఉయిక రాము పెద్ద ఎత్తున ప్రజలు దితరులు ఉన్నారు.






### టైపు-4 కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని

# ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్**

**పార్వతీపురం జూలై 30 సూర్య న్యూస్ :** సీతానగరం మండలం గాదెలవలసలో టైపు-4 కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని బుధవారం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ప్రారంభించారు. వసతి గృహంలో పర్యటించి అక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన గురించి ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావనరుల మెరుగుదల కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని విద్యా వ్యవస్థలో దేశంలోనే ఏపీని నెంబర్ వన్ గా నిలపాలన్నది మంత్రి లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించి అటు కుటుంబానికి ఇటు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినులకు ఉద్బోధించారు. నియోజకవర్గంలో విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు ఎమ్మెల్యే ప్రకటించారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి,వాటిని పరిరక్షించాలని సిబ్బందికి సూచించారు. కోటి 92 లక్షలతో కేజీబీవీ బాలికల వసతి గృహాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత వేగవంతంగా నిర్మించి బాలికలకు అందుబాటులోకి తీసుకువచ్చిందని వెల్లడించారు. గత ప్రభుత్వం ఈ వసతి గృహాన్ని నిర్లక్ష్యం చేయడంతో విద్యార్థిలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. అనంతరం విద్యార్థిలుకు మెలుకువలతో కూడిన విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఇదే ఒరవడని కొనసాగించి గాదెలవలస కేజీబీవీ వసతి గృహానికి రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సర్వశిక్ష అభియాన్అధికారి,టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# దివ్యాంగునికి వీల్ చైర్ వితరణ


**పుట్టపర్తి జులై 30 సూర్య న్యూస్ :** పుట్టపర్తి కి చెందిన కిద్మత్ ఏ కల్క చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగునికి వీల్ చైర్ ను వితరణ చేశారు. పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ చేతుల మీదుగా బుధవారం డీఎస్పీ కార్యాలయం ముందు అందజేశారు. బీడుపల్లి గ్రామానికి చెందిన వెంకట నారాయణకు ఇటీవల అనారోగ్యంతో కాలు తీసివేయడంతో వీల్ చైర్ కొనలేని స్థితిలో ఉన్న ఆయన సంస్థ సభ్యులను ఆశ్రయించగా సంస్థ అధ్యక్షులు షామీర్ స్పందించి ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులను పలుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో జయప్ప మారుతి గాజుల రామాంజనేయులు రాము పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# ఉపాధ్యాయులను నియమించాలి

**హొళగుంద జూలై 30 సూర్య న్యూస్:** మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా హొళగుంద మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ నాయకులు వెంకటేష్, నాగరాజు ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారి కబీర్ సాబ్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సీపిఎం నాయకులు మాట్లాడుతూ జిల్లా పరిషత్ స్కూలు నందు వివిధ గ్రామాల నుంచి దాదాపు 1780 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారనీ, విద్యా హక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులను నియమించాలనీ, 65 మంది ఉపాధ్యాయులు ఉండాల్సిన పాఠశాలలో 23 మంది ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారనీ, దీంతో విద్యార్థులకు బోధనలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. అలాగే మధ్యాహ్న భోజనశాలకు ఒక షెడ్డు నిర్మించాలనీ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్మికులకు కూలీలు పెంచాలనీ, యూనిఫామ్, బుక్స్ విద్యార్థులకు అందించాలన్నారు. పాఠశాలలో త్రాగునీటి సమస్యతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, బోరు నీరు తాగి అనారోగ్యానికి గురవుతున్నారని చెడిపోయిన వాటర్ ప్లాంట్ ను బాగు చేయించాలని సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ సభ్యుల ప్రమాణ స్వీకారం

**కొవ్వూరు జూలై 30 సూర్య న్యూస్ :** కొవ్వూరు అసెంబ్లీ పరిధిలో ఉన్న తూర్పుగోదావరి జిల్లాలోనిఈరోజు కొవ్వూరు లోని లిటరరీ క్లబ్ లో కొవ్వూరు లైన్స్ క్లబ్, తాళ్ళపూడి లైన్స్ క్లబ్, దేవరపల్లి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్స్, సెక్రెటరీ, ట్రెజరర్ ల ప్రమాణస్వీకారం మహోత్సవంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు , కూటమి నాయకులు. కొవ్వూరు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పెనుమాక జయరాజు , తాళ్ళపూడి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నామన పరమేశ్, మరియు దేవరపల్లి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పెందుర్తి రామరహిత ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టూ మెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, టిడిపి నాయకులు సూర్య దేవర రంజిత్ కుమార్ , తాళ్లపూడి గ్రామ నాయకులు నామన పరమేష్ , మరియు కొవ్వూరు, తాళ్లపూడి, దేవరపల్లి మండల కూటమి నాయకులు కార్యకర్తలు,మరియు ప్రెస్ క్లబ్ అండ్ మీడియా సిబ్బంది పాల్గొన్నారు.








# కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలి

**గ్రామ పంచాయతీ లకు నిధులు కేటాయించాలి...కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి**

**వేంపల్లె జూలై 30 సూర్య న్యూస్ :** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక, కొనే వారు లేక, వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు లబో దిబో మంటుంటే కేంద్రం లోని మోడీ ప్రభుత్వం రసాయన ఎరువుల ధరలు అమాంతంగా పెంచడం శోచనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం వెంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ అన్ని రసాయన ఎరువుల ధరలు బస్తా మీద రూ 50 నుంచి 330 వరకు పెరిగాయని దీనికి తోడు యూరియా కొరత రైతులను ఇబ్బంది పెడుతోందని అన్నారు. ఖరీఫ్ సీజన్ కు గాను కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ కు 1,30,000 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించింది. కానీ ఇప్పటివరకూ కేవలం 49,485 మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చింది. ఇంకా 80,519 మెట్రిక్ టన్నులు రావలసి ఉందని తెలిపారు. పెంచిన ఎరువుల ధరలు వెంటనే తగ్గించాలని, యూరియా కొరత లేకుండా చూడాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.



**గ్రామ పంచాయతీ లకు నిధులను బదలాయించాలి:..** గ్రామ పంచాయతీ లకు కేంద్ర ప్రభుత్వం 15 వ ఆర్థిక సంఘం నిధుల కింద రెండు విడతలుగా రూ 2109 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి విడుదలచేసింది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పం చాయతీలకు నిధులను సంవత్సరం కావస్తున్నా బదలాయిం చలేదు. వెంటనే రూ 2109 కోట్లు గ్రామ పంచాయతీలకు బదలాయించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

**ఫీజ్ రీ ఇంబర్స్ మెంట్ బకాయిలు:...** 2024 తొలి క్వార్టర్ నుంచి ఇప్పటివరకు 6 క్వార్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజ్ రీ ఇంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయలేదు. ఫీజ్ రీ ఇంబర్స్ మెంట్ కింద రూ 4200 కోట్లు, స్కాలర్ షిప్ కింద రూ 2200 కోట్లు, వెరసి రూ 6,400 కోట్ల బకాయిలు ఉన్నాయి. సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, కరెంటు బిల్లులు కట్టలేక కళాశాల యాజమాన్యాలు ఇబ్బందిపడుతున్నాయి. సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థుల మీద ఒత్తిడి చేస్తున్నాయి. పై చదువులకు పోలేక, ఉద్యోగాలకు పోలేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే రూ 6400 కోట్లు విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

## భవిత సెంటర్‌కు స్టీల్ ప్లేట్లు గ్లాసులు వితరణ

**జగ్గయ్యపేట జూలై30 సూర్య న్యూస్:** పట్టణంలోని భవితా సెంటర్లో శిక్షణ పొందుతున్న ప్రత్యేక అవసరాలు ఉన్న (దివ్యాంగ) విద్యార్థులకు హ్యాపీ కిట్టి పార్టీ ఫ్రెండ్ సర్కిల్



సభ్యులు హర్షిత,స్వప్న ,వాసవి, అలేఖ్య, మాధురి. బీవాసవి. సౌజన్య, జయశ్రీ, కావ్య. సుజాత, మానస. రాజ్యలక్ష్మి. శైలజ, బిందు, షాలిని, అన్నపూర్ణ, రోజా రాణి, లక్ష్మి. రాధా. సుజాత.మల్లిక ల ద్రవ్య సహాయంతో బుధవారం 30 భోజనం కంచాలు, గ్లాసులు,బిస్కెట్స్, చాక్లెట్స్, పెన్సిల్స్, స్నాక్స్ ను పంపిణీ చేశారు. భవిత సెంటర్ ఉపాధ్యాయులు ఉదయలక్ష్మి వారికి కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, అన్న పూర్ణ సేవా సమితిల ప్రతినిధి గోనుగుంట్ల ధనుంజయ్, కేర్ గివింగ్ వాలంటీర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## చక్రాయపేటను కరువు మండలంగా ప్రకటించాలి

### మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల డిమాండ్

**వేంపల్లె జూలై 30 సూర్య న్యూస్:** వర్షాలు కురియక భూగర్భ జలాలు అడుగంటిపోయి కనుచూపుమేరలో చుక్క నీరు లేక ఇబ్బందులు పడు తున్న రైతులను దృష్టిలో ఉంచుకొని



ప్రభుత్వం చక్రాయపేటను కరువు మండలంగా ప్రకటించి ఆదుకోవాలని ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభ భవనంలో ఎంపీపీ మాధవి బాలకృష్ణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా సభ్యులందరూ లేచి మండలంలో వర్షాలు లేని కారణంగా తాగు నీటి సమస్య ఉత్పన్నమవుతోందని అన్నారు. బోర్లు, బావులు, ఎండిపోతున్నాయి. చెరువులల్లో చుక్క నీళ్ళు లేవు , పండ్ల తోటలకు ట్యాంకర్ల ద్వారా నీటిని తోలుకుంటున్నారని తెలిపారు. మండలంలోని వందలాది మంది రైతులు మామిడి పంటకు ఇన్సూరెన్స్ చేశారని కానీ బీమా ఇంతవరకు రాలేదని జడ్పిటిసి సభ్యుడు శివ ప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాడా నిధులు కింద పైపులు కోసం రైతులు డబ్బులు చెల్లించిన ఇంతవరకు పైపులు ఇవ్వలేదని జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై రైతులకు వెంటనే పైపులు అందించి న్యాయం చేయాలని పులివెందుల వ్యవసాయ శాఖ ఏడిఏ ప్రభాకర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజర్ అయిన అధికారులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు ఎంపీడీఓ కులాయమ్మ చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమారి , మండల ఉపాధ్యక్షుడు గఫూర్, ఎంపీటీసీలు లీలావతి, మోహన్ రెడ్డి, శాంతమ్మ, సర్పంచులు శ్రీధర్ రెడ్డి ,కో ఆప్షన్ సభ్యుడు గౌస్ లాదం, ఉద్యాన శాఖ అధికారి రాఘవేంద్రారెడ్డి ,వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ రమేష్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకే జడ్పిటిసి

### వైకాపా నాయకులు అంతా కలిసి పని చేయాలి

### కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

**పులివెందుల టౌన్ జులై 30 సూర్య న్యూస్:** జడ్పిటిసి సభ్యుడు మహేశ్వర్ రెడ్డి ప్రమాదంలో మృతి చెందాడని, ఆయన మృతితో జడ్పిటిసి స్థానానికి ఉప ఎన్నిక జరుగు




నున్న నేపథ్యంలో ఆ స్థానాన్ని మహేష్ రెడ్డి కుటుంబ సభ్యులకి ఇవ్వనున్నట్లు కడప ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణం స్థానిక భాకరాపురంలోని వైస్సార్సీపీ కార్యాలయంలో కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పులివెందుల జడ్పీటీసీ ఎన్నికకు సంబంధించి బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వైయస్సార్సీపి తరపున గెలిచిన మాహేశ్వర్ రెడ్డి ఆకస్మిక మరణంతో ఖాళీ అయిన జడ్పీటీసీ స్థానానికి మాహేశ్వర్ రెడ్డి సతీమణి తుమ్మల ఉమాదేవికి లేదా ఆయన కుమారుడు తుమ్మల హేమంత్ రెడ్డి ఇద్దరిలో ఒకరికి సీటు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వారి కుటుంబ సభ్యులకు సీటు కేటాయించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అందులో భాగంగా మండల నాయకులతో చర్చించి మహేశ్వర్ రెడ్డి కుటుంబానికే సీటు ఇవ్వాలని ఏక వాక్య తీర్మానము చెయ్యడం జరిగిందని ఇందుకు అన్ని పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. రేపు లేదా ఎల్లుండి నామినేషన్ కార్యక్రమం ఉంటుందని సహకరించిన వైస్సార్సీపీ మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

### విశ్రాంత ఉపాధ్యాయుడు శంకర్‌కు

## ఘన సన్మానం

**ప్రొద్దుటూరు జులై 30 సూర్య న్యూస్:** నల్లగట్టుపల్లెలో 36 సంవత్సరాల ఉద్యోగ బాధ్యతలు పూర్తి చేసిన సారెడ్డి శివ శంకర్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా స్థానిక



ఎంఈఓ వంశీ మాట్లాడుతూ అందరితో శంకర్ రెడ్డి, ఆయన ఉపాధ్యాయురాలు సుజాత రాణి లకు స్థానిక ఎంఈఓ వంశీ, బద్వేల్ ఎంఈఓ ప్రమీల రెడ్డి, ఉపాధ్యాయులు, స్థానికంగా ఉన్న పెద్దలు పొగిడారు. ఎంఈఓ వంశీ మాట్లాడుతూ సారెడ్డి శివశంకర్ రెడ్డి తన సొంత పిల్లలను ఎలా చూసేవారో అదేవిధంగా విద్యార్థులను కూడా చూసేవారు.అందుకు ఆయనకు ఆయన శ్రీమతి ద్వారకచర్ల సుజాత రాణి తోడ్పాటు ఉందని అన్నారు. వారికి కలిగిన ముగ్గురు ఆడపిల్లలతో పాటు తమ దగ్గర చదివే ప్రతి విద్యార్థి అదేవిధంగా అభివృద్ధి కావాలని కోరుకున్నారు.ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ఉద్యోగులు యూ టి ఎఫ్ నాయకులు, జన విజ్ఞాన సమితి ఆయన పనిచేసిన ప్రతి చోటు నుంచి ప్రతి ఒక్కరూ తమ గురువైన శివ శంకర్ రెడ్డి దంపతుల ఆశీర్వాదం తీసుకున్నారు. శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు అలాగే సుజాత రాణి కుటుంబ సభ్యులు వచ్చి ఆ కార్యక్రమాన్ని శుభప్రదం చేశారు. అనేక మంది ఉపాధ్యాయులు వచ్చి ఉద్యోగ వివరణ సందర్భంగా వీడ్కోలు పలికారు.

### మానవ అక్రమ రవాణా అరికట్టడంలో...

# న్యాయవాదులు, పోలీసుల పాత్ర కీలకం

**పుట్టపర్తి జులై 30 సూర్య న్యూస్ :** మానవ అక్రమ రవాణా అరికట్టడంలో న్యాయవాదులు, పోలీసులు పాత్ర కీలకమని పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ తెలిపారు. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని బుధవారం మంగళకర డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్, హెల్ప్ సంస్థ జన జాగృతి సంస్థ సంయుక్తంగా రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ రాష్ట్రం లో మానవ అక్రమ రవాణాను అంతమొందించడంలో న్యాయ వ్యవస్థ పోలీసు వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు.మానవ అక్రమ రవాణా ఒక సామాజిక సమస్య మాత్రమే కాదు, ఇది గణంగా జరిగే సుస్థిరమైన ఆర్గనైజ్డ్ క్రైమ్. దీనికి వ్యతిరేకంగా కఠినమైన చట్టాలను అమలు చేయడం, ఇంటెలిజెన్స్ ఆధారిత విచారణలు జరిపి నిందితులను పట్టుకోవడం ఎంతో అవసరమని ఇందుకు భాదితులు తో పాటు సమాజం లోని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.జన జాగృతి సంస్థ




ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నిరోధకం తో పాటు బాధితుల హక్కులు, గౌరవం, నష్టపరిహారం, మానసిక వైద్యం తో పాటు వారికీ జాప్యం లేకుండా పునరావాసం కల్పిం చడం ముఖ్యం అని తెలిపారు.ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో అక్రమ రవాణాను అరికట్టటానికి ప్రతి పోలీస్ అధికారులు, న్యాయవాది, సామాజిక కార్యకర్త కలసి పనిచేయాల్సిన బాధ్యత ఉంది" అనే నినాదం ప్రధానంగా ఉంది. చట్టాన్ని అమలు చేయడంలో సాంకేతికతను వినియోగించడం, వివిధ జిల్లాలు, రాష్ట్రాలు తో పాటు దేశాల మధ్య, ఏజెన్సీల మధ్య సమన్వయం పెంపొందించటం, ఆర్థిక లావాదేవీలను గమనించి నెట్‌వర్క్‌లను ఛేదించటం వంటి చర్యలపై దృష్టి పెట్టాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం , పోలీస్ అధికారులను కోరారు. అక్రమ రవాణా రహిత సమాజాన్ని రాష్ట్రాన్ని నిర్మించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మా సంస్థ జన జాగృతి సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జన జాగృతి పెనుకొండ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు, ప్రిన్సిపాల్ రమేష్ బాబు, ఇతర అధ్యాపక బృదం, విద్యార్థిని, విద్యార్థులు, అశోక్, హరిత,,పాల్గొన్నారు.

### విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే...

# పగలగొడతాం

### ఆగస్టు 5న జిల్లా వ్యాప్తంగా నిరసనలు:సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

**సింహాద్రిపురం జూలై 30సూర్య న్యూస్:** విద్యుత్ చార్జీలు పెంచినా, స్మార్ట్ మీటర్లు బిగించినా ప్రజా ఉద్యమం తప్పదని స్మార్ట్ మీటర్లను ఎక్కడికక్కడ పగలగొడతామని భారత




కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ )జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు బుధవారం అంకాలమ్మ గూడూరు లోని స్థానిక కళ్యాణ మండపంలో జరిగిన సిపిఐ సింహాద్రిపురం మండల సమితి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణ నేనే తెచ్చానని సంకల గుద్దుకోవడం కాదు ఆ సంస్కరణలు ప్రజల పైన పెను బారాలుగా మారుతున్నాయన్నారు. గతంలో విద్యుత్ సంస్కరణలు విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజా తిరుగుబాటుతో ప్రభుత్వం కూలిపోయిందని గుర్తు చేశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సేకి, ఆదానితో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు , విద్యుత్ ఒప్పందాలు అన్ని రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే అలాగే కొనసాగించడం ఏమిటని వారు ప్రశ్నించారు.స్మార్ట్ మీటర్ బిగించడం ఎంతోమంది విద్యుత్ వెలుగుల నుండి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు రైతులు అధిక ధరలు చెల్లించలేక వ్యవసాయం మానుకునే స్థితి వస్తుందన్నారు.విద్యుత్ వినియోగించుకోవడం ప్రతి పౌరుడి హక్కుగా ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లు బిగించడం అంటే ప్రజల ప్రాథమిక హక్కులు కాలరాయటమే అన్నారు. స్మార్ట్ మీటర్ అంటే మొబైల్ లాంటిదే అని ముందు రీచార్జ్ చేసుకుంటే విద్యుత్ సరఫరా ఉంటుంది లేకపోతే సరఫరా నిలిపివేస్తారని దీంతో మొత్తం చీకటిమయమయ్యే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ ,సరఫరా సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీంతో విద్యుత్తు చార్జీలపై ఎటువంటి నియంత్రణ ఉండదని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు కొనుగోలు చేస్తారన్నారు . విద్యుత్ సరఫరా చేయడం కోసం ఊర్లను, ప్రాంతాలను జిల్లాలను ఒక్కొక్కరు కొనుగోలు చేస్తారని ఒక్కొక్కరు ఒక్కొక్క ధర నిర్ణయిస్తారని ఇటువంటి పరిస్థితి ప్రజలకు, రైతులకు తీవ్రమైన ఆర్థిక పెనుబారంగా మారుతుందని అంతేకాకుండా విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తారని వారు ఆవేదం వ్యక్తం .చేశారు విద్యుత్ ప్రైవేట్ ఈకరణకు వ్యతిరేకంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులై పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు . స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని విద్యుత్ సంస్థలలో ఆదాని ఒప్పందాలు రద్దు చేయాలని ఆగస్టు 5న జిల్లా వ్యాప్తంగా నిరసనలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలలో ప్రజలు రైతులు భాగస్వామ్యం కావాలని వారు కోరారు ఈ సమావేశంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు, సహాయ కార్యదర్శి కొత్త కాల్వ బ్రహ్మం జిల్లా సమితి సభ్యులు బుర్రి ఈశ్వరయ్య, మండల నాయకులు అమీర్, అనిల్, వినయ్, సురేష్, అంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం డ్యామ్ కు కొనసాగుతున్న వరద

### శ్రీశైలం డ్యాం ఎనిమిది గేట్ల ద్వారా సాగర్ కు నీటి విడుదల

**శ్రీశైలం జులై 30 సూర్య న్యూస్ :** శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతోంది. దీంతో అధికారులు ప్రాజెక్టు 8 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్న అధికారులు.



8 గేట్ల ద్వారా 2 లక్షల 16 వేల 520 క్యూసెక్కు లను నాగార్జునసాగర్ కు డ్యామ్ అధికారులు విడుదల చేస్తున్నారు. ఎగువ పరీవాహక ప్రాంతాలైన జూరాల నుంచి 1 లక్ష 43 వేల 999 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 1 లక్ష 22 వేల 326 క్యూసెక్కులు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతోంది.జలాశయానికి మొత్తంగా ఇన్ ఫ్లో 2 లక్షల 66 వేల 325 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 2 లక్షల 82 వేల 478 క్యూసెక్కులుగా ఉంది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.80 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 203.4290 టీఎంసీలుగా నమోదైంది. శ్రీశైలం కుడి, ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.

### విద్యుత్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాను

# జయప్రదం చేయండి

**చింతలపూడి జూలై 30 సూర్య న్యూస్ :** స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఆగస్టు 5,వ తేదీన విద్యుత్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని ప్రజా వేదిక డిమాండ్





ఈరోజు ఎర్రగుంటపల్లి గ్రామంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్, ఆధ్వర్యంలో మూడవరోజుసంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు జంగా రామచంద్రారెడ్డి, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ నాయకులు డి. రంగనాథ్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల విధానాన్ని వ్యతిరేకించిన నారా లోకేష్ ఇప్పుడు ఆదాని కి భయపడి స్మార్ట్ మీటర్ల బిగింపు విధానాన్ని అవలంబిస్తున్నారని దీనికి వ్యతిరేకంగా ఆగస్టు 5,వ తేదీన జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి అన్నారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి. సత్యనారాయణ, వాసు, సిపిఐ మండల కార్యదర్శి తోర్లపాటి బాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య,కౌలు రైతులు సంఘం జిల్లా కార్యదర్శి దంతా కృష్ణ, రైతు సంఘం నాయకులు తాడిగడప మాణిక్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మక ఆర్థిక వృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది

### గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్

**వేంపల్లి జూలై 30 సూర్య న్యూస్: :** మన సంస్కృతీ సంప్రదాయాలను నిలబెట్టుకోవడం మన నైతిక బాధ్యత అని, భారతీయుడిలా ఉండాలన్నది నా లక్ష్యమని అన్న ఎన్టీఆర్ అన్నారని గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం వేంపల్లిలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో సృజనాత్మక ఆర్థిక వృద్ధి కోసం క్రియేటర్ అకాడమీని స్థాపించడానికి రెండు ప్రధాన సంస్థలతో రాష్ట్ర విద్యా శాఖ, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్ షాంగ్రీలా హోటల్ లో జరిగిన కార్యక్రమంలో టెజారాక్ట్, ప్రెసిడెంట్ తేజ ధర్మ, యూట్యూబ్ అకాడమీ ఇండియా హెడ్ అర్జున్ దొరైస్వామి,



ఏపీ ఐటి కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఎంఓయు పై సంతకాలు చేశారని సింగపూర్ లో స్కిల్స్ టు కాంపిటెన్సీస్, అసలేరేటింగ్ వర్క్ ఫోర్స్ ట్రాన్స్ ఫర్ మేషన్ అనే అంశంపై విద్యావేత్తలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొని ఏపీ ఆవిష్కరణలకు కేంద్రంగా, శ్రామిక శక్తి పరివర్తనలో అగ్రగామిగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారని అన్నారు. వివిధ రంగాల్లో సింగపూర్ నుంచి సహకారం గురించి చర్చించారని ఈ భేటీకి మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్ హాజరయ్యారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడు రోజుల్లో సింగపూర్ లో 29 సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందించేందుకు సింగపూర్ సిద్ధంగా ఉన్నట్లు తెలిసిందని గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ పేర్కొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## సృజనాత్మక ఆర్థిక వృద్ధి కోసం

# కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది

### గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్

**వేంపల్లి జూలై 30 సూర్య న్యూస్ :** మన సంస్కృతీ సంప్రదాయాలను నిలబెట్టుకోవడం మన నైతిక బాధ్యత అని, భారతీయుడిలా ఉండాలన్నది నా లక్ష్యమని అన్న ఎన్టీఆర్ అన్నారని గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ పేర్కొన్నారు.



ఈ సందర్భంగా బుధవారం వేంపల్లిలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో సృజనాత్మక ఆర్థిక వృద్ధి కోసం క్రియేటర్ అకాడమీని స్థాపించడానికి రెండు ప్రధాన సంస్థలతో రాష్ట్ర విద్యా శాఖ, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్ షాంగ్రీలా హోటల్ లో జరిగిన కార్యక్రమంలో టెజారాక్ట్, ప్రెసిడెంట్ తేజ ధర్మ, యూట్యూబ్ అకాడమీ ఇండియా హెడ్ అర్జున్ దొరైస్వామి, ఏపీ ఐటి కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఎంఓయు పై సంతకాలు చేశారని సింగపూర్ లో స్కిల్స్ టు కాంపిటెన్సీస్, అసలేరేటింగ్ వర్క్ ఫోర్స్ ట్రాన్స్ ఫర్ మేషన్ అనే అంశంపై విద్యావేత్తలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొని ఏపీ ఆవిష్కరణలకు కేంద్రంగా, శ్రామిక శక్తి పరివర్తనలో అగ్రగామిగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారని అన్నారు. వివిధ రంగాల్లో సింగపూర్ నుంచి సహకారం గురించి చర్చించారని ఈ భేటీకి మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్ హాజరయ్యారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడు రోజుల్లో సింగపూర్ లో 29 సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందించేందుకు సింగపూర్ సిద్ధంగా ఉన్నట్లు తెలిసిందని గిరిజన కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ పేర్కొన్నారు.

## జిల్లా మత్స్యశాఖ అధికారుల సమక్షంలో సహకార సంఘాలపై

# సమీక్ష సమావేశం

**పాణ్యం జూలై 30 సూర్య న్యూస్:** మత్స్యకార సంఘాల అధ్వర్యంలో మత్స్య సహకార సంఘాల పాత్ర పై జిల్లా స్థాయి వర్కషాప్ బుధవారం నాడు పాణ్యం మండల




కేంద్రంలోని మత్స్యశాఖ సహకార సంఘము సమావేశము కమ్యూనిటి భవనము నందు నిర్వహించారు. మత్స్యకార సంయుక్త సంచాలకులు హీరా నాయక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో స్థిరమైన మత్స్యకార అభివృద్ధిని ప్రోత్సహించడంలో మరియు మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడంలో మత్స్యకారుల సహకార సంఘాల పాత్ర ఎంతో వున్నదని వారు అన్నారు. ఈ సందర్భంగా మత్స్యకార ముద్దుబిడ్డ ఎంపీటీసీ రంగా రమేష్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో మత్స్యకారుల అభివృద్ధి జరిగిందని తెలిపారు 50 సంవత్సరాలకే మత్స్యకారులకు పింఛన్ కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మత్స్య సహకార సంఘాల సభ్యులు మరియు నాయకులు, జిల్లా సహకార శాఖ సిబ్బంది రాములు, రషీద్,ఫక్రుద్దీన్ మత్స్య శాఖ సిబ్బంది, ఎన్.చక్రవర్తి, సూపరెండింట్ వెంకట రమణ,సీనియర్ సహాయకులు, శిరోమణి, శివకుమార్,పాణ్యం మత్స్య సహకార సంఘము ప్రెసిడెంట్ వై,రామచంద్రుడు,సెక్రటరీ ఇప్పా,సుబ్బరాయుడు ఇతర మత్స్యకార సంఘాల సభ్యులు తదితరులు పాల్గొనారు.

# ఔషధాల తావు ఇదేనా..!

### సచివాలయంలో కుప్పలు కుప్పలుగా పడేసిన మందులు

**రుద్రవరం జూలై 30 సూర్య న్యూస్:** లక్షలాది రూపాయలను వెచ్చించి ప్రజలకు నాణ్యమైన మందులను పంపిణీ చేసి ప్రజలను ఆరోగ్యవంతులుగా చేసేందుకై ఉచితంగా





పంపిణీ చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకు విరుద్ధంగా కొన్ని సచివాలయాలలో ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది స్థానికంగా ఉంటూ ప్రజలకు ప్రభుత్వం సరఫరా చేసిన మందులను ప్రజలకు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ఉండడంతో ప్రభుత్వం పంపిణీ చేసిన మందులు గుట్టలు గుట్టలుగా పెరిగిపోతున్నాయి. నిల్వ ఉంచిన మందులను ఏమి చేయాలో తెలియక సిబ్బంది సచివాలయంలోనే ఓ మూలకు మందులను పడేసిన వైనం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని నాగులవరం సచివాలయం లో ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది గ్రామంలో ని ప్రజలకు అనారోగ్య రీత్యా జబ్బు చేస్తే వారికి పరీక్షలు చేయించి తగిన మందులను వారికి అందివ్వకుండా పోవడంతో ఎక్కడి మందులు అక్కడే నిల్వ ఉండిపోయాయి. ప్రభుత్వం పంపిణీ చేసే మందులను నిల్వ ఉంచేందుకు గాను ప్రభుత్వం కొంత నిధులను కేటాయించి స్టాండ్లను కొనుగోలు చేసి అక్కడ ఏర్పాటు చేసుకుని అక్కడే మందులను భద్రపరుచుకోవాల్సి ఉంది. మందులను భద్రంగా పెట్టేందుకు ఏమీ లేకపోవడంతో సచివాలయంలోని ఓ గదిలో మూలకు గుట్టలు గుట్టలుగా ప్రజలకు అందించే మందులను పడేశారు. ప్రజలకు జబ్బు చేసి చూపించుకునేందుకు అక్కడికి వచ్చినవారికి మూలన పడేసిన మందులనే ఇస్తున్నారా, లేక బయటికి వెళ్లి కొనుక్కోమని చెబుతున్నారా, ప్రజల ఆరోగ్యం పట్ల ఎందుకు ఇంత నిర్లక్ష్యం. సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు ఆరోగ్యవంతమైన మందులను పంపిణీ చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావణాన్ని

# దర్శించుకున్న నంద్యాల కలెక్టర్

**మంత్రాలయం జూలై 30 సూర్య న్యూస్ :** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం నంద్యాల జిల్లా కలెక్టర్ విజయ కుమారి బుధవారం



మంత్రాలయం కు విచ్చేశారు. వీరికి మంత్రాలయం యంఆర్వో రమాదేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జనార్ధన్ రావు, స్వాగతం పలి కారు. అనంతరం గ్రామ దేవత మంచాలమ్మ ను దర్శించుకుని శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందా వణాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. వీరి వెంట శ్రీ మఠం శ్రీ మఠం అధికారులు పురాణిక్, కానిస్టేబుల్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకొండేపూడిలో విషాదం

### - భవన పైన పెయింటింగ్ చేస్తూ జారిపడి కార్మికుడి మృతి

### భద్రతా చర్యలేవీ లేకుండా సాగుతున్న నిర్మాణ పనులు - గ్రామంలో విషాదం, కుటుంబం శోకసంద్రం

**తూర్పుగోదావరి /సీతానగరం జూలై 30సూర్య న్యూస్:** చిన్నకొండేపూడి గ్రామం సీతంపేట బుధవారం ఉదయం చోటు చేసుకున్న ఓ విషాదకర సంఘటన గ్రామాన్ని విషాదంలో ముంచేసింది. స్థానికంగా ఉన్న తిరుపతిరావు అనే వ్యక్తి నిర్మిస్తున్న డూప్లెక్స్ బిల్డింగ్‌లో పెయింటింగ్ పనులు చేస్తుండగా ఓ కార్మికుడు జారిపడి ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకెళ్తే చిన్నకొండేపూడి సీతం పేట పరిధిలో తిరుపతిరావు స్వంతంగా నిర్మిస్తున్న మూడు అంతస్తుల భవనంలో పెయింటింగ్ పనులు జరుగుతున్నాయి. బుధవారం ఉదయం, సుమారు 7.00 ప్రాంతంలో పై అంతస్తులో పెయింటింగ్ వేస్తున్న సమయంలో సెంట్రింగ్ బలహీనంగా ఉండటంతో ఒక్కసారిగా కాలు జారి కార్మికుడు(అల్లం సత్తిబాబు )భవనం పై నుంచి కిందపడ్డాడు.







ఆ దృశ్యం చూసిన వేరే కార్మికుడు మార్గాన్ని శివశంకర్ అల్లం సత్తిబాబు భార్యకు ఫోన్ చేసి విషయాన్ని తెలియజేశారు. భార్య తల్లడిల్లిపోయారు. బాధితుడిని వెంటనే తోటి కార్మికులు ఆసుపత్రికి తరలించినా అప్పటికే ఆ పెయింట్ కార్మికులు మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడు(అల్లం సత్తిబాబు సుమారు వయసు 44 సంవత్సరాలు, కుటుంబాన్ని ఆదుకునే వ్యక్తిగా ఉన్నాడని తెలిసింది. అతని మృతితో కుటుంబం తేరుకోలేని కుటుంబం దెబ్బతిన్నది. ఆయనకు భార్య, ఇద్దరు చిన్న పిల్లలతో ఉన్న అతని కుటుంబం భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిపోయింది. ఈ ప్రమాదం భవన నిర్మాణాల్లో అనుసరించాల్సిన భద్రతా ప్రమాణాలపై పెద్ద ప్రశ్నలు వేసింది. శ్రామికుల ప్రాణాలు తీసే విధంగా పనులు చేయించడం ఎంతవరకు న్యాయమన్నది చర్చనీయాంశ మైంది. సెంట్రింగ్ సరిగ్గా లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తోటి కార్మికులు వెల్లడించారు. భార్య ఇచ్చిన కంప్లైంట్ పైప్రాథమిక విచారణ జరిపి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైటర్ రేలంగి శ్రీనివాస్ తెలిపారు పోస్టుమార్టం నిమిత్తం గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలిస్తున్నామని తెలియజేశారు.

## బయ్యారంలో పురాతన మహాదేవుని ఆలయంలో

# గుప్త నిధుల తవ్వకాల కల కలం..!

**మహబూబాబాద్ జులై 30 సూర్య న్యూస్:** జిల్లా లోని బయ్యారం మండల పరిధిలో పురాతన రెండు మహాదేవుని ఆలయాలు ఉన్నాయి.ఒక ఆలయం వెనుక ప్రాంగణంలో






గుర్తు తెలియని వ్యక్తులు,గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు,ఆలస్యంగా వెలుగులోకి వచ్చి కలకలం రేపుతుంది.స్థానికులు,రైతులు తెలిపిన వివరాల ప్రకారం బయ్యారం మండల కేంద్రంలో మహాదేవుని ఆలయ ప్రాంతం, హిందూ స్మశాన వాటిక ఉన్న ప్రదేశం దగ్గర అటువైపు రాత్రి సమయంలో ఎవరు రారని గమనించిన,కొంతమంది గుప్త నిధుల వేటగాళ్లు మొక్క జొన్న చేనులో నుండి రోడ్డు పక్కన ఉన్న మహాదేవుని ఆలయంలో గుప్తనిధుల కోసం,గత మూడు రోజుల క్రితం తవ్వకాలు చేపట్టినట్లు స్థానికులు తెలిపారు.ఆలయం పక్కన రైతులు అక్కడ పరిస్థితిని గమనించి,గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన విషయాన్ని గ్రామస్తులకు తెలియజేయ్యడంతో గుప్తనిధుల విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఆలయ వెనక భాగంలో గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు చేపట్టినట్టు తెలుస్తుంది. గుప్తనిధుల కోసం చేపట్టిన తవ్వకాలు అసంపూర్తిగా జరిగినట్లు స్థానికులు గుర్తించారు.దుండగులు వెంట తెచ్చిన జెసిబి వాహనంతో ఆలయ వెనక భాగంలో తవ్వకాలు చేసి,పెద్ద బండ రాళ్లు తీయడం సాధ్యం కాక మధ్యలోనే,తవ్వకాలు వదిలేసి వెళ్లిపోయినట్లు రైతులు ,గ్రామస్తుల నుండి ఆరోపణలు వెలువడుతున్నాయి.గుప్త నిధులు తవ్వకాలు జరిపి వెళ్లే క్రమంలో స్మశాన వాటికలో స్నానాల కోసం ఉపయోగించే బోర్ వెల్ ను జెసిబి ధ్వంసం చేసినట్టు స్థానికులు ద్వారా తెలుస్తుంది.ఇల్లందు మహబూబాబాద్ హైవే పై ఉన్న సీసీ టీవీ ఫూటేజ్ ను పరిశీలిస్తే దుండగులు ఉపయోగించిన జేసీబీ ఎక్కడిది అనే విషయం తెలుస్తుందని స్థానికుల మాట.గుప్త నిధులు తవ్వకాలు జరిపిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని పలువురు వేడుకుంటున్నారు.

## వేంపల్లి పోలీస్ స్టేషన్ పై దాడి చేసిన వారిపై మాత్రమే

# చర్యలు తీసుకోవాలి

**వేంపల్లె జూలై 30సూర్య న్యూస్ :** వేంపల్లె లో ఇటీవల అమ్మాయి అదృశ్యం పైన పోలీస్ స్టేషన్ పైన దాడి చేసిన వారి పైన కేసులు నమోదు చేశారని, కానీ స్టేషన్ ఆవరణంలోకి



వచ్చిన ప్రతి ఒక్కరి బైకులు, సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, వాటిని తిరిగి ఇప్పించాలని తెలుగుదేశం పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ బీటెక్ రవి ని కోరినట్లు మైనార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ ఎండి షబ్బీర్, జిల్లా మైనార్టీ కార్యదర్శి పూల బక్షు, యాసిన్ ,అబ్దుల్ రెహమాన్,లాడెన్ , ఫయాజ్ , ఘౌస్ పీర్, ఘౌస్ ,షబ్బీర్ తదితర ముస్లిం పెద్దలు తెలిపారు. సీసీటీవి వీడియో ఫుటేజీలో దాడి చేసిన వారు ఎవరైతే ఉన్నారో వారివి మాత్రమే స్వాధీనం చేసుకొని, మిగతా వారివి ఎవరి బైకులు వారికి ఇవ్వవలసిందిగా బీటెక్ రవి పోలీసు అధికారులతో మాట్లాడినట్లు వారు తెలిపారు.

# బండ కింద పల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ఉదయగిరి జూలై 30సూర్య న్యూస్:** మండలం లో బండ కింద పల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం దుత్తలూరు మండలం నాయకత్వంలో, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలా సారథ్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రతి గడపకు తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ను వివరించారు. గత వైసిపి పాలనకు



నేటి చంద్రన్న పాలనకు వ్యత్యాసాన్ని వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆగస్టు నెలలో అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాలో ఏడు వేల రూపాయలు జమ కానున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్టర్ రద్దు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, ఉచిత ఇసుక పాలసీ, అమలు చేస్తున్నామన్నారు. త్వరలో మిగిలిన పథకాలను కూడా అమలు పరుస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలను అమలు పరుస్తూనే, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తూ, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కనుక ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని తెలిపారు.గ్రామంలోనికి చేరుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి మండలం మరియు గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానికులు వ్యక్తిగత సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటికి పరిష్కార మార్గాలను చూపారు. ఈ కార్యక్రమంలో, సీనియర్ నాయకులు ఉండేలా గురువారెడ్డి, అన్నపురెడ్డి వెంగళరెడ్డి, శ్రీకుర్తి రవీంద్రబాబు, చీదర్ల మల్లికార్జున, మండవ మధు, పావులూరు సుబ్బరాయుడు, కాకర్ల మధుసూదన్ రెడ్డి, మహేష్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు

# గుర్తింపు: ఎమ్మెల్యే కోట్ల

**ప్యాపిలి జూలై 30 సూర్య న్యూస్:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 32వ బూత్ లొ బుధవారం కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి స్థానిక నాయకు లతో కలిసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం మాజీ నంద్యాల జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా అనుదీప్ నివాసానికి



వెళ్లారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి గుర్తింపు ఉంటుందని,యువత రాజకీయాల్లో ఉత్సాహంగా ఉండాలని , పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్త కష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిగణలోకి తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి మండల టిడిపి ఇన్చార్జి ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తొప్పేల శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు ఖాజా పీర్, మాజీ ఎంపిటిసి రామ్మోహన్ యాదవ్,నడిగడ్డ నాగేంద్ర, గడ్డం అంకిరెడ్డి,వార్డు మెంబెర్ వెంకటేష్, ఎస్కే వలి, మాజీ ఎంపిటిసి చల్లా వీరా, ప్రిన్సిపాల్ మధు కొంగనపల్లి మధు తదితర టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న ఐదుగురు అరెస్ట్

### సుమారు 2.57 కేజీల గంజాయి, మోటార్ సైకిల్ నగదు స్వాధీనం

**తూర్పుగోదావరి/ సీతానగరం జూలై 30సూర్య న్యూస్:** జిల్లా లోని సీతానగరం మండలంలోని నల్లగొండ గ్రామ శివారులో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఐదుగురిని పోలీసు అధికారులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు 2.57 కేజీల గంజాయి, ఒక మోటార్ సైకిల్, రూ.1500 నగదు స్వాధీనం చేసుకున్నారు.ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఆదేశాల మేరకు, నార్త్ జోన్ డీఎస్పీ వై. శ్రీకాంత్ పర్యవేక్షణలో, సీతానగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ వై. సత్యకిషోర్ మార్గనిర్దేశనలో ఎస్సై డి. రామ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఈ దాడిని నిర్వహించారు. గంజాయి రవాణా జరుగుతున్నట్టు పక్కా సమాచారం రావడంతో బుధవారం ఉదయం నల్లగొండ గ్రామ శివారులోని మామిడి తోట వద్ద గమనించిన పోలీసులు, వారిని వీఆర్ఓ సమక్షంలో అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన నిందితులుచింతల గంగరాజు, నల్లగొండ, బండారు




అప్పన్న దొర (50), కొండదొర, నల్లగొండ ,తాటిపాక గణేష్ (20) తొర్రేడు, నేరుమల్లి అఖిల్ (21), మురమండ గ్రామం (ప్రస్తుతం తొర్రేడు నివాసం), పోలిన సాయి సతీష్ (19) బొబ్బిల్లంక,వీరు ఒడిశా ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేసి, చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారుచేసి వివిధ ప్రాంతాల్లో విక్రయించే ప్రయత్నంలో ఉన్నారని పోలీసులు తెలిపారు. గంజాయి విలువ సుమారుగా రూ.13,000 ఉంటుందని అంచనా( %చీణూా ూష్%) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీకాంత్ గురువారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
గురువారం 31 జూలై, 2025

### డ్రగ్ మాఫియాను దూరం చేసేదే

# అసలైన సమాజ నిర్మాణం

**యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీ సదస్సు ఘనవేణువు**

**జెండా ఊపిన జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్**

**రాజమహేంద్రవరం జూలై 30సూర్య న్యూస్:** యాంటిబయోటిక్స్,నార్కోటిక్స్ డ్రగ్స్ వినియోగంపై ప్రజలలో అవగాహన పెంచేందుకు జిల్లా పోలీసు శాఖ, ది రాజమండ్రి





కెమిస్టు అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో బుధవారం భారీ అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. రాజమండ్రిలోని జాంపేట గాంధీ బొమ్మ సెంటర్లో జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఐపీఎస్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల విపత్తును అడ్డుకోవాలి. డాక్టర్ సూచన లేకుండా యాంటీబయోటిక్స్ వినియోగం ప్రజారోగ్యానికి ప్రమాదం మత్తు పదార్థాలు విక్రయిస్తున్నవారిపై పీడీ యాక్ట్ పెట్టేందుకు వెనుకాడం. ప్రజలు, యువత ఈ విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి అన్నారు. జిల్లాలో ఇప్పటికే రెండు డ్రగ్ డీ–అడిక్షన్ కేంద్రాలు పని చేస్తున్నాయని, వాటిలో సలహా సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయానికి సంబంధించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.వైద్యుల చీటి లేకుండా మందుల విక్రయం ఆపాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న డ్రగ్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ పి. నాగమణి మాట్లాడుతూ... ప్రభుత్వ సూచనల మేరకు మెడికల్ షాపుల్లో వైద్యుల చీటీ లేకుండా మందులు అమ్మకానికి నోచుకోకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్.బి.ఎం. మురళీకృష్ణ, సెంట్రల్ జోన్ డీఎస్పీ రమేష్‌బాబు, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ రెడ్డి, త్రిటౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పారావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌కుమార్, మరియు ది రాజమండ్రి హెూల్‌సేల్ డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్, డ్రగ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మెడికల్ షాపు యాజమానులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా "Say No to Drugs", "Don't Use Without Prescription", వంటి ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ చేపట్టారు.

# గాయత్రీ కాలేజీలో ఫ్రెషర్స్ డే

**ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**

**తూర్పుగోదావరి /కోరుకొండ జూలై 30 సూర్య న్యూస్:** కోరుకొండ మండలం కానవరం గ్రామంలో గల గాయత్రీ విద్యా సంస్థలలో మంగళవారం ఘనంగా ఇంటర్మీడియట్










ఫ్రెషర్స్ డే %– 2ఖ%25 నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేను గౌరవప్రదంగా శాలువాతో సత్కరించిన విద్యా సంస్థ యాజమాన్యం, తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూరాజానగరం నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయాధారిత ప్రాంతం.ఇలాంటి ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో ఉన్నత విద్యను అందిస్తున్న గాయత్రీ విద్యా సంస్థల సేవలు అభినందనీయమైనవి విద్యార్థులు సమర్థులుగా ఎదిగి మంచి ఉద్యోగాలు సాధించి అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలిఅని ఆకాంక్షించారు.గత ప్రభుత్వ హయాంలో గంజాయి మత్తులో పడి ఎందరో విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకున్నారు. అలాంటి ప్రభనాలకు లొంగకుండా, మీ భవిష్యత్తు పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, విద్యా సంస్థ ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల కళా ప్రదర్శనలతో రసవత్తరంగా సాగిన ఈ వేడుక విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపింది.

### ర్యాలీ కో-ఆపరేటర్ బ్యాంక్ చైర్మన్ గా...

# మెర్ల నాగేశ్వరరావు ప్రమాణస్వీకారం

**జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్**

**ఆత్రేయపురం జూలై 30 సూర్య న్యూస్:** రైతుల ప్రయోజనాల కోసం ఏర్పాటుచేసిన సహకార సంఘాల ద్వారా వారికి సక్రమమైన సేవలు కల్పించడంలో పాలకవర్గాలు





ముందుండాలని కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ సూచించారు. ఆత్రేయపురం మండలం ర్యాలీ శ్రీ ఉమా కమాండలేశ్వర ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం జరిగింది. సహకార సంఘం అధ్యక్షునిగా మెర్ల నాగేశ్వరరావు సభ్యులుగా పసుపులేటి లోవరాజు అడబాల దుర్గారావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ సహకార సంఘాలపై గత ప్రభుత్వ కాలంలో చేపట్టిన కార్యక్రమాలతో పలు సహకార సంఘాలు నష్టాలు ఊబిలోనికి చేరుకున్నాయని అయితే ర్యాలీ సహకార సంఘం మాత్రం లాభాల బాటలో నడుస్తుండడం అభినందనీయమని ఆయన అన్నారు. ఇటువంటి సహకార సంఘం పాలకవర్గముగా నియమితులైన నూతన చైర్మన్ సభ్యులు ఈ సంఘం మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని వాటిని రైతులకు సక్రమంగా అందించే విధంగా పాలకవర్గాలు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నీటి డెల్టా కోనసీమ జిల్లా వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, మద్దూరి సుబ్బారావు, రేచర్ల పుల్లరాజు వర్మ,చేకూరి కృష్ణంరాజు, సూరపరెడ్డి సత్య, తోట స్వామి, కంఠంశెట్టిచంటి, బొక్క ఆదినారాయణ, బండారు బాబి, గారపాటి శ్రీనివాస్ చౌదరి, నల్ల వెంకన్న, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, నామాల ఏసు, బిం దేల గురవయ్య, పెండ వెంకన్న, మరల నాగయ్య, పాలింగి రవిచంద్ర, వీర మహిళలుతదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీలో భారీగా చేరికలు

**బిజెపి పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు**

**మహబూబాబాద్ జులై 30 సూర్య న్యూస్:** బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు కు మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా సత్యనారాయణపురం గ్రామ సరిహద్దులో ఇల్లందు – మహబూబాబాద్ ప్రధాన రహదారి పై పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి మాజీ జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు పూలబోకేలు ఇచ్చి శాలవాలతో స్వాగతం పలికారు.రాష్ట్ర అధ్యక్షుడు షెడ్యూల్లో భాగంగా సత్యనాయాపురం గ్రామంలో పార్టీ చేరికలకు కొంత సమయం వెచ్చించినా,సమయాభావం వల్ల అధ్యక్షుడు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి తన వాహనంలో షెడ్యూల్ ఆలస్యం కావడంతో అత్యవసరంగా వెళ్లవలసి వచ్చినట్లు,మరోసారి వీలు చూసుకొని బయ్యారం పర్యటనకు వస్తానని మాజీ జిల్లా అధ్యక్షునికి ఎలమంచిలి వెంకటేశ్వరరావుకు తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుని సమక్షంలో పార్టీలో చేరాలని అనుకున్న నాయకులకు,కొంతమందికి కొంత నిరాశ కలిగి అక్కడినుండి వెళ్ళిపోయారు. అనంతరం మాజీ జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి వెంకటేశ్వరరావు





సమక్షంలో, బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల నుండి పలువురు నాయకులు,మాజీ సర్పంచ్ లు ముఖ్య నేతలు,గంధంపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుగులోత్ శ్రీనివాస్ నాయక్,వెంకట్రాంపురం మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ నుంచి బిజెపి పార్టీలో చేరి పార్టీ కండువా కప్పుకున్నారు.బయ్యారం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్, ఊకె రామ్మూర్తి, ఆధ్వర్యంలో ఇర్సులాపురం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి రేఖా ఉప్పలయ్య,బీరోని మడవ గ్రామం నుండి లూనావత్ శ్రీను,ఇతర గ్రామాల నుండి ధారావత్ వినోద్ తో పాటు పెద్ద ఎత్తున సుమారుగా 150 మంది కుటుంబాలు సంబందించిన కార్యకర్తలు బీజేపీ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు దాసరి క్రాంతి కుమార్,వన్నం రామారావు,కుడియాల చంద్రయ్య,బిజ్జ కనకయ్య,ఆడపు జయ్ ప్రసాద్,నాద్దునూరి మంగమ్మ,పోలేబోయిన నరేష్,బానోత్ రమేష్,డెరంగుల రాంబాబు,బొల్లి రామ్మూర్తి,సూర్నపాక విజయ,జెర్రిపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రెస్ క్లబ్ సాధన కోసం

# ప్రతి జర్నలిస్ట్ పనిచేయాలి

**విజయవాడ జులై 30 సూర్య న్యూస్:** ఆగస్టు 4న అంబెద్కర్ విగ్రహం వద్ద కు విజయవాడ లో ఉన్న జర్నలిస్ట్ లు అందరు హాజరు కావాలని రౌండ్ టేబుల్ సమావేశాలో నేతలు





పిలుపునిచ్చారు. బుధవారం వార్త ప్రభ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ సాధన జె ఏ సి సమావేశం నిర్వహించడం జరిగింది. విజయ వాడ లో ఉన్న ప్రెస్ క్లబ్ లో అర్హత గల జర్నలిస్ట్ లందరికి అవకాశం ఇవ్వాలని తాము డిమాండ్ చేస్తునమన్నారు. ఏ పి యు డబ్లు యు నేతల తీరు పై మాత్రమే నని ప్రెస్ క్లబ్ అంటే విలేకరులందరికీ అవకాశం ఇవ్వాలన్న లక్ష్యం గా పనిచేస్తునమాని, అందుకు ఆగస్టు 4న జిల్లా కలక్టర్ కు వినతిపత్రం అందజేసే కార్యక్రమం ఉందని ఉదయం 9.30గంటలకు డాక్టర్ అంబెద్కర్ విగ్రహం వద్దకు హాజరు కావాలని కోరారు. 1975లో కేవలం ప్రెస్ క్లబ్ గానే ప్రారంభం అయిందని, 2018 లోఏ పి యు డబ్లు యు యూనియన్ పేరుమీద రిజిస్ట్రేషన్ అయ్యిందని అన్నారు. ఆగస్టు 6న ఛలో సచివాలయం ను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వివిధ యూనియన్ లకు చెందిన నేతలు వీర్ల శ్రీరామ్ యాదవ్, అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఏపీ ఏం పి ఏ)చందన మధు అధ్యక్షులు ది ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్టు అసోసియేషన్, కూర్మా ప్రసాద్ బాబు అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం, రామకృష్ణ రాష్ట్ర అధ్యక్షులు ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, కాకుమాను వెంకట వేణు అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షులు ఆల్ ఇండియా జర్నలిస్ట్ అసోసియేషన్,మేడవరపు రంగనాయకులు అధ్యక్షులు తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం, అద్దంకిదయాకర్ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్, గాంధీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం,చరవాణి ద్వారా విజయవాడ సాధన సమితి జేఏసీకి మద్దతు పలికిన జాతీయ రాష్ట్ర స్థాయి సంఘాలుమోల్లి కమల్ కుమార్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, అసోసియేషన్ మీడియం న్యూస్ పేపర్స్ ఆఫ్ ఇండియా,చొప్పారపు సాంబశివ నాయుడు అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ రిపోర్టర్స్ యూనియన్, బండి సురేంద్రబాబు అధ్యక్షులు నేషనల్ యాక్టివ్ రిపోర్టర్ అసోసియేషన్, ఆలీ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్టుల అసోసియేషన్, మారీదు ప్రసాదు అధ్యక్షులు డెమొక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్, కలుమ శ్రీ జిల్లా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, మానేపల్లి మల్లికార్జున, వెంకట్, కోటేశ్వరరావు, అనిల్, ప్రశాంత్, శ్రీనివాస్ రావు ఎమ్మెస్సార్, కోట రాజా, రాజేష్, హుమాయున్, వెంకట్ మనం,వెంకట్, ఎస్వీ కోటేశ్వరరావు, అనిల్, ప్రశాంత్, ఎన్.శ్రీనివాస్ రావు, కోట రాజారావు, హుమాయున్.ఆర్.కోటేశ్వరరావు, పి ఆనంద్ ఇతర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల డిమాండ్లకు ప్రభుత్వం స్పందించాలి

**పుట్టపర్తి జులై 30 సూర్య న్యూస్ :** ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, పీహెచ్సీలలో నెలకొన్న సమస్యలను తీర్చాలని డిమాండ్ చేస్తూ బుధవారం



సత్యసాయి జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ ఫిరోజ్ బేగం కు తన కార్యాలయం ముందు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు తమ పరిధిలో లేని పనులను చేయిస్తున్నారని, సొంత మొబైల్ ను వినియోగించి ప్రభుత్వ యాప్ల ద్వారా పనులు చేయాలని సూచిస్తున్నారని, లెప్రసీ, ఎన్సీడీ సిడి సర్వేలు చేయించరాదని, విలేజ్ హెల్త్ క్లినిక్లలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కూర్చోబెట్టరాదని, గుండుమల, పాముదుర్తి పీహెచ్సీలలో పెండింగ్లో ఉన్న గౌరవ వేతనాలు వెంటనే అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ఆశా వర్కర్ల జిల్లా కోఆర్డినేటర్ త్రిలోక్నాథ్, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు త్రివేణి, కార్యదర్శి సౌభాగ్య, గౌరవ అధ్యక్షులు సాంబశివ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఐదు బుధవారాలు ఐదు ప్రదక్షిణాలు ర్యాలీ

# ఆలయ దర్శనం అద్భుతం

**శ్రీ జగన్మోహిని కేశవ స్వామికి భక్తులు విరాళం**

**ఆత్రేయపురం జూలై 30 సూర్య న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి భక్తులు విరాళం అందజేశారు. ప్రపంచంలోనే అద్భుత ఆలయం ఆ




స్వామి వారిని చూసిన ఆశ్చర్యం కలిగించే అద్భుత విగ్రహం శ్రీ జగన్మోహిని కేశవ ఆలయం, స్వామి కాల మధ్య నుండి నిత్యం నీరు ప్రవహిస్తూ దర్శనం చేసుకోవడానికి వచ్చిన భక్తులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఈ స్వామివారిని ఐదు బుధవారాలు ఐదు ప్రదక్షిణాలు చేస్తే కోరిన కోరికలు తీరుతాయన్న భక్తుల నమ్మతూ ఉంటారు. ఒక ఉద్యోగం వేరొక చోట బదిలీ అవ్వాలన్న ఈ స్వామి వారిని దర్శించుకోవడానికి ఎక్కడెక్కడ నుండో ఐఏఎస్ ఐపీఎస్, న్యాయస్థానం జడ్జిలు, ఇతర ఉద్యోగులు స్వామివారిని దర్శించుకుని తమ కోరిన కోరికలు నెరవేరాలని కోరుకుంటుంటారు. ఇదే తరహాలో హైదరాబాద్ కు చెందిన విష్ణుభట్ల నాగ కృష్ణ శ్రీనివాస్, ఉదయభారతి దంపతులు స్వామివారిని దర్శించుకుని అన్నదాన పథకమునకు రూ.10,116 లు ఆన్ లైన్ ద్వారా పంపించారు. దాతలకు అన్నదానం రసీదు, బాండ్, శ్రీ స్వామి వారి చిత్రపటం, శ్రీ స్వామి వారి ప్రసాదం పోస్టు ద్వారా ఆలయ కార్య నిర్వహణ అధికారి భాగవతుల వెంకటరమణమూర్తి తెలిపారు.

# ర్యాలీ కోఆపరేటర్ బ్యాంకు చైర్మన్ గా మెర్ల నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం

**పాల్గొని ప్రమాణ స్వీకారం చేయించిన కొత్తపేట జనసేన పార్టీ బండారు శ్రీనివాస్**

**ఆత్రేయపురం జూలై 30 సూర్య న్యూస్:** ఎంతో బాధ్యతతో బ్యాంకు అభివృద్ధికి వార్పడుతూ పనిచేయాలని జనసేన పార్టీ



జిల్లా అధ్యక్షులు కొత్తపేట ఇన్చార్జి మండల శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ర్యాలీ గ్రామంలో శ్రీ ఉమా కమండలేశ్వర కోఆపరేటర్ బ్యాంకు చైర్మన్ గా మెర్ల నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మండల జనసేన పార్టీ చేకూరి కృష్ణంరాజు అధ్యక్షత వహించగా, జిల్లా కొత్తపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం కో ఆపరేటర్ బ్యాంకు కమిటీ సభ్యులను ప్రమాణస్వీకారం చేయించారు. బండారి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆత్రేయపురం మండలంలో అత్యధిక జనాభా కలిగిన గ్రామం ర్యాలీ గ్రామం అన్నారు. ఈ గ్రామంలో 1956లో మొదలైన కో ఆపరేటర్ బ్యాంకు ఎంతో పేరు కలిగినదని ఎంతోమంది ఈ బ్యాంకు అభివృద్ధి కృషి చేశారని, వారి బాటలోనే ఇప్పుడు పదవి బాధ్యతలు స్వీకరించిన జనసేన పార్టీ నాయకులు మెర్ల నాగేశ్వరరావు, బాధ్యతగా వ్యవహరిస్తూ బ్యాంకు అభివృద్ధి తోడ్పడుతూ మంచి పేరును జనసేన పార్టీకి తీసుకురావాల న్నారు. నార్కమిల్లి డైరెక్టర్,



అడబాల దుర్గారావు, మర్లపాలెం గ్రామానికి చెందిన పసుపులేటి లోవరాజు, ను అభినందనలు తెలుపుతున్నానని బండ శ్రీనివాస్ అన్నారు. అనంతరం బాధ్యత చేపట్టిన చైర్మన్ నాగేశ్వరావు మాట్లాడుతూ, ముందుగా ఉన్నత పదవిని కల్పించిన జిల్లా అధ్యక్షులు కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జ్ బండారి శ్రీనివాస్ కి, ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని మెర్ల నాగేశ్వరరావు ఆనందం వ్యక్తపరిచారు. ఇంతటి పదవిని తమకు అప్పగించినందుకు రుణపడి ఉండి, ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తూ, ప్రతి సభ్యుణ్ణి కలుపుకుంటూ బ్యాంకులో ఏ సమస్య వచ్చినా పెద్దలకు తెలియపరచి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తామని మెర్ల నాగేశ్వరావు అన్నారు. అలాగే జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు తోడుగా కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యకు పరిష్కారానికి కృషి చేస్తూ ప్రతి జనసేన పార్టీ



కార్యకర్త నాయకులు ముందుకు సాగుతారని అన్నారు. అదేవిధంగా తమ నాయకుడు శ్రీనివాస్ కి ఉన్నతి పదవిని కల్పించిన రోజునే కొత్తపేట నియోజకవర్గంలో జనసేన కార్యకర్తలకు ఎన్ని పదవులు ఇచ్చిన తమ నాయకుడుకు పదవి కల్పించిన రోజునే ఈ పదవులకు అర్థం పడుతుందని నాగేశ్వరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా డెల్టా నీటి సంఘం ఉపాధ్యక్షులు కరటూరి నరసింహారావు, మార్కెట్ సమితి మాజీ అధ్యక్షులు మద్దూరు సుబ్బారావు, ర్యాలీ మాజీ సర్పంచ్ పుల్లంరాజు వర్మ, జనసేన నాయకులు సూరపరెడ్డి సత్య, తోట స్వామి, కంఠంశెట్టి సంటి, ర్యాలీ జనసేన అధ్యక్షులు బందెల గురయ్యా, నామాల ఏసు, ఎర్రం శెట్టి సత్తిబాబు, బందుల శ్రీను, మద్దూరి రామకృష్ణ, బిజెపి ర్యాలీ అధ్యక్షులు నరుకుల వీరభద్రం, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.